అమృతాంజనము
ఒళ్ళు నొప్పులను
చప్పున తగ్గించే
చల్లని మందు

హైదరాబాదు ఎడిషన్
ఉదయం *
హైదరాబాదు
బుధవారం
12—9—1979
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం : 66
సంచిక : 161
పుటలు : 6
వెల : 30 పైసలు

Good Living
IS A SERIES OF PLEASANT TREATMENTS— A MARVELLOUS WAY TO HAPPINESS— IMPORTANT IN YOUR GOOD LIVING— BECAUSE OF THEIR CONTRIBUTION OF EXQUISITE SILVER ARTWARES

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కరన్‌సింగ్ హైదరాబాదు నగరంలోని "అంగ భాష, ఇతర విదేశీభాషల కేంద్ర సంస్థ" ను సందర్శించినప్పటి చిత్రం. సంస్థ డైరెక్టర్ డాక్టర్ రమేష్ మోహన్ తదితరులను ఈ చిత్రంలో చూడవచ్చు.

జనతా (ఎస్), కాంగ్రెస్‌లకు ఒకే నాయకుడు, ఎన్నికల గుర్తు

బెంగుళూరులో కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయం

బెంగుళూరు, సెప్టెంబరు 11: జనతా (ఎస్) తో కలసి ఒకే నాయకుడు, ఎన్నికల చిహ్నం, ఎన్నికల ప్రణాళికతో లోక్‌సభ ఎన్నికలలో పాల్గొనాలని కాంగ్రెస్ కార్యవర్గం నిశ్చయించింది.

మరికొన్ని వర్గాలకూడా కాంగ్రెస్‌లోనో, జనతా (ఎస్) లోనో విలీనమయ్యే అవకాశాలున్నాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఉజీసీదాస్‌దాసప్ప పత్రికలవారికి తెలియచేశారు. ఈయన పత్రికలవారిని కలుసుకున్నప్పుడు కార్యవర్గ సమావేశం రెండు జరుగుతూనే ఉంది.

జనతా (ఎస్), కాంగ్రెస్‌ల విలీనాన్ని కార్యవర్గం పూర్తిగా తిరస్కరించినట్లే. అయితే ఎన్నికల పొత్తు పెట్టుకోడానికి నిశ్చయించింది. రెండుపార్టీలూ సి.ఐ.టి.యూ, మార్క్సిస్టుల తోను ఎన్నికల సర్దుబాట్లు చేసుకునే అవకాశాలున్నాయి. ఏలయినంతవరకు ఒకే విధమైన కార్యక్రమంకోసం ఏ పార్టీలతో చర్చలు జరుపుతున్నారని శ్రీ దాసప్ప వివరించారు.

కర్ణాటక పబ్బుమంత్రి కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికయ్యేందుకు కార్యవర్గంలో ఏకీభావం కుదిరేట్లు కనిపిస్తోందని, సమావేశంలో మాట్లాడినవారంతా ఈ అభిప్రాయాన్నే వెల్లడించారని ఆయన అన్నారు. రాత్రి ప్రొద్దుపోయేదాకా సమావేశం కొనసాగుతుందని, నాయకత్వం సమస్యపై ఏకాభిప్రాయం సాధనకు అందులో కృషి జరుగుతుందని చెప్పారు.

ప్రస్తుత పరిస్థితిలో పార్టీ నాయకత్వం విషయంలోగాని, కార్యవర్గంలో భాగీలను నింపడంలోగాని పోటీ పనికిరాదనే అభిప్రాయం వ్యక్తమైందని ఆయన అన్నారు.

ఇంతవరకు మధ్యంతర ఎన్నికలలో పార్టీ ఎన్నికల వ్యూహంపై చర్చ జరిగిందని ఆయన చెప్పారు. పార్టీని పునర్వ్యవస్థీకరించే విషయం కూడా చర్చించారన్నారు.

శ్రీయుతులు రజనీ పటేల్, వి. కె. ఆంతోనీ, చంద్రజిత్ యాదవ్, దేవరాజ అరసు, డి. ఆర్. భగత్, హితేంద్ర దేశాయి, ప్రియరంజన్‌దాస్ మున్షీ, డి. కె. బారువా, బి. సి. భగవతి, ఎన్. సి. తుక్లా, శ్రీమతి తారాకేశ్వరి సిన్హా ప్రభృతులు 25 మంది ఇంతవరకు మాట్లాడారని తెలియచేశారు.

సమావేశానికి కార్యవర్గ సభ్యులతో పాటు ఇతర ప్రత్యేకాహ్వానితులు, సి. సి. ఐ. అధ్యక్షులు, శాసనసభలోని కాంగ్రెస్ పక్షాల నాయకులు కూడా హాజరయినారు.

పేరు, పతాకం మార్చుకోము

బెంగుళూరు, సెప్టెంబరు 11: 'భారత జాతీయ కాంగ్రెస్' పేరు గాని, చారిత్రాత్మకమైన కాంగ్రెస్ పతాకం గాని వదులుకునే ప్రశ్నే లేదని, మరొక పార్టీతో సమైక్యత సందర్భంగా ఇది రాజీకి వీలులేని విషయమని భారతీయ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల నర్వేక సమావేశం తీర్మానించింది.

పార్టీని పునరుజ్జీవింపచేసి, ఉత్తేజవంతం చేయాలని ఎ.ఐ.సి.సి.కి ఈ సమావేశం ఆమోదించిన రాజకీయ తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజం సిద్ధాంతాలలో యువజన కాంగ్రెస్ విశ్వాసాన్ని ఉద్ఘాటిస్తూ, మతతత్వం, నిరంకుశతత్వం, ప్రతీపశక్తులకు వ్యతిరేకంగా సకల అణ్యదయం, ప్రజాస్వామ్య శక్తులు ఐక్యం కావాలనే ప్రతిపాదనకు తీర్మానంలో మద్దతు ప్రకటించారు.

పీడిత ప్రజల ఆర్థిక సంక్షేమం నిరుద్యోగులకు ఉపాధికల్పన ప్రయత్నాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వవలసి ఉన్నదని పేర్కొంటూ, ఈ సమస్యలు పరిష్కరించకపోతే దేశంలో యువకులు తిరుగుబాటు చేస్తారని యువజన కాంగ్రెస్ హెచ్చరించింది.

సమ్ముతం జరుగుతున్న ఆందోళనల్లో హింసాకాండ, సంపర్దనకు అర్థికంగా ప్రజల నిక్షేపపరిస్థితే కారణమని తీర్మానంలో పేర్కొన్నారు.

ఉపాధికి నోచుకుని కుటుంబాలలో ఒక్కరికైన నెలకు రూ. 300 కనీసవేతనంఇచ్చే ఉద్యోగం ఇవ్వాలని, ప్రతికుటుంబంలో ఒక్కొక్క నిరుద్యోగయువకునికి రూ 100 నిరుద్యోగభృతి ఇవ్వాలని, ప్రభుత్వఉద్యోగులకు వయోపరిమితి నిబంధన రద్దుచేయాలని— దేశవ్యాప్తంగా తక్షణం ఈచర్యలు గైకొనాలని యువజన కాంగ్రెస్ కోరింది.

జాతీయ ఆర్థిక వ్యవస్థ పునర్ నిర్మాణానికి, ద్రవ్యోల్బణం అదుపుకు బహుళ జాతీయ సంస్థల్నీ జాతీయం చేయాలని యువజన కాంగ్రెస్ సిఫార్సు చేసింది.

గుత్త సంస్థలకు, బహుళ జాతీయ సంస్థలకూ, దొంగ వ్యాపారులకు జనతా పాలనలో ఇచ్చిన ప్రోత్సాహమే నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలకు కారణమని ఆరోపించింది.

ఉల్లి సంపిని యంత్రాంగాన్ని స్వాధీనం చేసుకోవడంద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని యువజన కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది.

ఇందిరపోటీని అడ్డుకోలేం: జగ్జీవన్ రామ్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: శ్రీమతి ఇందిరాగాంధిని ఎన్నికలలో పోటీకి అనర్హురాలిగా చేయడానికి ఉద్దేశింపబడిన ఆర్డినెన్సును జారీచేసే అధికారం శ్రీ చరణ్ సింగ్ నాయకత్వంలోని ప్రస్తుత అవర్గ ప్రభుత్వానికి లేదని జనతా నాయకుడు శ్రీ జగ్‌జీవన్‌రాం తెల్పారు.

ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆటవంటి ఆర్డినెన్సును జారీచేయడం జరిగితే సలువురిని ఆ విధంగా అనర్హులుగా చేయవలసి వస్తుందన్నారు.

ఆయన ఒక సన్నకు జవాబిస్తూ "అటువంటి ఆర్డినెన్సు పార్లమెంటు ముందుకువస్తే దానిలో ఎన్ని మార్పులు వస్తాయో?" అన్నాడు.

మారుతిపై గుప్తా కమీషన్ నివేదికను గురించి మాట్లాడుతూ ప్రభుత్వం న్యాయబద్ధంగా యాదృచ్ఛికంగా నివేదికను పరిశీలించి తగు చర్యను చేపట్టవలసి ఉంటుందని చెప్పారు.

మారుతి కమీషన్ నివేదిక గడువు 31 వ తేదీన సమర్పించడం జరిగినప్పటికీ జనతా ప్రభుత్వం దానిని పరిశీలించలేదని ఆయన చెప్పారు.

గుప్తా కమీషన్ నివేదిక ఆధారంగా శ్రీమతి గాంధిని ఎన్నికలలో పోటీకి అనర్హురాలిగా చేయాలన్న న్యాయశాఖ మంత్రి శ్రీ ఎస్. ఎన్. కక్కర్ అభిప్రాయంపై వ్యాఖ్యానిస్తూ శ్రీ కక్కర్ అభిప్రాయాన్ని ఇతర న్యాయవేత్తలు వ్యతిరేకిస్తున్నారని శ్రీ రాం తెల్పారు.

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ భజన్ లాల్ జనతా (ఎస్) అధ్యక్షుడు శ్రీ రాజనారాయణ్‌కు వ్యతిరేకంగా మాట్లాడినందుకు హర్యానా మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలన్న శ్రీ రాజనారాయణ్ కోర్కెపై వ్యాఖ్యానించటానికి ఆయన నిరాకరించారు.

శ్రీమతి గాంధిపై మారుతి కమీషన్ నివేదికలో పేర్కొన్న అభియోగాలు శ్రీమతి గాంధి జనతా పార్టీ భావిస్తున్నదని, అయితే అర్డినెన్సు ద్వారా ఆమెను పోటీ చేయకుండా చేయడం జనతా పార్టీ వ్యతిరేకిస్తున్నదనీ, ఎటువంటి చర్య రాజ్యాంగరీత్యా, రాజకీయపరంగా అని నీతికరమైనదని మాజీ రేడియో సమాచార శాఖల మంత్రి శ్రీ ఎల్. కె. అద్వానీ పత్రికా గోష్ఠిలో తెల్పారు. ఇటి అర్డినెన్సును జారీ చేసే హక్కు ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్నదని తాము అనుకోవడం లేదని ఆయన చెప్పారు.

'హాలధర్' గుర్తు స్తంభనకు ఎన్నికల కమీషన్ తిరస్కృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: 'హాలధర్' ఎన్నికల గుర్తును స్తంభింప చేయడానికి ఎన్నికల కమీషను నిరాకరించింది. ఆ గుర్తు తమకే కావాలని జనతా (ఎస్) కోరిన కోర్కెపై నిర్ణయం జరిగేవరకూ దానిని స్తంభింప చేయాలని శ్రీ రాజనారాయణ కమీషన్‌ను కోరినప్పటికీ...

25 న తేదీకల్లా జనతా, జనతా (ఎస్)లు తమ తమ పార్టీల ఎం.పీ.లు, ఎం.ఎల్.ఎ.ల జాబితాలు కమీషన్‌కు సమర్పించమని చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ ఎస్. ఎల్. షక్‌ధర్ కోరారు. హాలధర్ గుర్తుపై తగాదా విచారణను 27 వ తేదికి వాయిదా వేశారు.

మొదటిసారి జరిగిన విచారణలో ఇవాళ జనతా, జనతా (ఎస్) ఉపపార్టీలో రెండుపార్టీల మధ్య లగాదాయా, లేక జనతా (ఎస్) కొత్త పార్టీయా అనే విషయమై ఈ రెండు పార్టీల మధ్య తీవ్రమైన వాదం కొనసాగింది.

1977 లో జనతాలో విలీనం కాక ముందు శ్రీ చరణ్ సింగ్ నాయకత్వంలోని బి.ఎల్.డి. ఎన్నికల గుర్తుగా హాలధర్ చిహ్నం ఉండేదని శ్రీ రాజనారాయణ అన్నారు. కనుక తాము తిరిగి అది తమకే కావాలని కోరడంలో అప్పేమిటని ప్రశ్నించారు.

మొరార్జీ దాన్ని ఛేదిస్తే, మళ్లీ తీసుకుంటాం అంటారేమిటని శ్రీ షక్‌ధర్ ప్రశ్నించారు. దానిపై రాజనారాయణ విధంగా అన్నారు. దాదాపు నం. ... ఎం. ఎల్. ఏ.ల జాబితా లిమ్మని షక్‌ధర్ కోరినప్పుడు ఆల్. ఎస్.ఎస్., జనతా సంఘం వారిని జనతా సభ్యులుగా లెక్కించడానికి వీలులేదని ఆయన అన్నారు.

జనతా తరఫున శ్రీ రెడ్డి వాదించారు. జనతా (ఎస్) పార్టీ ఫిరాయింపుదారులు తప్ప వేరేమీరాదని ఆయన అన్నారు. పార్టీని వారు మోసం చేశారని, పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానంపై లోక్ సభలో చర్చ జరుగుతూండగా నారు తీర్మానాన్ని ప్రతిపాదించిన వారిలో చేతులు కలిపారని ఆయన వివరించారు. పార్టీ ఫిరాయింపుదార్లను తిరుగుబాటుదార్లుగా భావించి ఎన్నికల గుర్తు కేటాయించరాదని ఆయన అన్నారు.

శారద్ పవార్‌కు కాంగ్రెస్‌లో స్థానం: అరసు హామీ

బెంగుళూరు, సెప్టెంబరు 11: మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శరద్ పవార్‌ను పోలిక ముందు కాంగ్రెస్‌లో చేర్చుకోడానికి తగు మార్గాన్ని అన్వేషించగలమని కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అరసు హామీ ఇచ్చారు.

శ్రీ అరసు బహిష్కరణను రద్దు చేయవలసిందిగా కార్యవర్గాన్ని తాను కోరగలమని శ్రీ మున్షీ చెప్పారు.

జంటనగరాలలో కిరోసిన్ ధర లీటరు 1.55

హైదరాబాదు, సెప్టెంబరు 11: భారత ప్రభుత్వం కిరోసిన్, హైస్పీడ్ డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినట్టు ప్రకటించింది, తత్ఫలితంగా నేటి నుండి జంటనగరాలలో వాడుకదారులకు కిరోసిన్ ధర లీటరు 1.55, డీజిల్ ధర లీటరు 1.63 కు తగ్గించబడుతున్నదని హైదరాబాదు చీఫ్ కమిషనర్ ఆఫీసరు తెలియజేశారు.

ఈ ధరలలో ఎక్కువకు సున్న చేర్చబడి ఉన్నట్టు ఆయన తెల్పారు.

గెలుపు నియంత్రత్వ శక్తులదో ప్రజాస్వామ్యానిదో తేలాల్సి: అర్స్

బెంగుళూరు, సెప్టెంబరు 11: (హి.న.) వంశపారంపర్యంగా వస్తున్న రాజ్యాధికారానికి ప్రజాస్వామ్యానికి మధ్య ఈ ఎన్నికలలో జరుగుతోంది. ఇందులో నియంతృత్వ శక్తులు గెలుపొందుతాయా, ప్రజాస్వామ్య శక్తులు గెలుపొందుతాయా అనే విషయాన్ని ప్రజలు తేల్చాలని కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్స్ అఖిల భారత యువజన కాంగ్రెస్ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

దేశాన్ని సరియైన, నిర్దిష్టమైన గమ్యానికి చేర్చడంలో అత్యంత గణనీయమైన పాత్రను నేటి యువకులు సమర్థవంతంగా నిర్వహించ వలసిన అవసరం ఎంతైనా ఉందని, ప్రజలు వారిపై ఇలాంటి ఆశలనే పెట్టుకున్నారని శ్రీ అర్స్ చెప్పారు.

శ్రీ అర్స్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ప్రియరంజన్ దాస్ మున్షీలో పాటు సమావేశం జరిగే హాలులో ప్రవేశించగానే, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శరద్ పవార్‌ను తిరిగి కాంగ్రెస్‌లో చేర్చించాలని ప్రతినిధులు విన్నవించారు. తాను స్వయంగా దీని గురించి ప్రయత్నిస్తానని అయితే కాంగ్రెస్ కార్యవర్గం కూడా ఈ విషయాన్ని పరిశీలించాలని శ్రీ అర్స్ హామీఇచ్చారు.

ఇందుకు ఆవేశం వెంటనే ప్రతినిధులు తమ విచారాన్ని వ్యక్తపర్చారని ఆయన చెప్పారు. నిరాదరణకు గురైన వారికి శ్రీ అర్స్ సానుభూతి తెలిపారు.

యువశక్తి పట్ల దేశం అనేక ఆశలు పెట్టుకున్నదని, కాని శ్రీ సంజయ్‌గాంధి యువజన కాంగ్రెస్‌ను తమ భద్రతకై వినియోగించ ప్రయత్నించారని, అందువల్ల యువశక్తి వెన్నుముక విరిగినట్టయిందని శ్రీ అర్స్ ఆరోపించారు. యువజన కాంగ్రెస్‌నుండి శ్రీ సంజయ్ గాంధిని తొలగించి, తిరిగి పునరుద్ధరించాలని యువకులు కాంక్షిస్తున్నారని, శ్రీ సంజయ్‌గాంధిని వ్యతిరేకిస్తూ నాయకత్వ పరివర్తనను కోరుతున్నారని ఆయన అన్నారు.

భగవంతుడే శ్రీ సంజయ్‌బారి నుండి దేశాన్ని రక్షించాలని శ్రీ అర్స్ ఆవేశంగా అన్నారు. యువకులు ఆదర్శవాదులని, ప్రజాస్వామ్యవ్యవస్థను పునరుద్ధరించ గలరని, దేశంలో సోషలిజాన్ని తిరిగి నెలకొల్పగలరని ఆయన ఆశాభావం వ్యక్తపర్చారు. దేశంలోని అనేక కోట్ల మంది పౌరులలో తమ భావాలను జోడించి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు యువకులు ముందంజవేయాలని యువకులను ఆయన కోరారు.

దేశాన్ని హిందూ ముస్లిం ఆధారంగా కాకుండా ధనిక పేద వర్గాలుగా విభజించాలని, కులాలు, ఉపకులాలుగా విభాగాలన్నవి ప్రస్తుత సమాజంలోని అసమానతలను, వేదాభిప్రాయాలను రేగించడానికే కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు.

ఇందిరా కాంగ్రెస్‌లో యువజనకాంగ్రెస్ విలీనం అవుతుందనే కలలు నెరవేరవని శ్రీ ప్రియరంజన్‌దాస్ మున్షి అన్నారు. ప్రస్తుతం నియంతృత్వం, ప్రజాస్వామ్యానికి మధ్య పోటి జరుగబోతోందని ఆయన అన్నారు.

పార్టీ అధ్యక్షుడు శ్రీ స్వరణ్‌సింగ్, కేంద్ర మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్, ఉప ప్రధాని శ్రీ వై.బి. చవాన్ ప్రభృతులు ప్రసంగించారు.

ఆస్ట్రేలియా 2/244

మద్రాసు, సెప్టెంబరు 11: నేడిక్కడ ఆస్ట్రేలియా, భారతదేశాల మధ్య ప్రారంభమైన మొదటి క్రికెట్ టెస్ట్‌లో ఆట ముగిసేసమయానికి ఆస్ట్రేలియా రెండు వికెట్ నష్టానికి 244 పరుగులు తీసింది

స్టీఫెన్ ఎక్కడి నుంచి పోటీచేస్తారు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: కాంగ్రెస్(ఐ) నాయకుడు శ్రీ సి. ఎం. స్టీఫెన్ కేరళలో తమ నియోజకవర్గం నుంచే ఎన్నికలలో లోక్‌సభకు పోటీ చేయాలని అనుకుంటున్నారు.

ఒకవేళ బారియ స్థానంలో పార్టీ ఎన్నికల ప్రచారానికి తమ సేవలు అవసరమైతే ఆంధ్రలో అనుకూలమైన మరో నియోజకవర్గం దేని నుంచైనా పోటీ చేయడానికి తాము విముఖులం కాదని అన్నారు.

చెన్నారెడ్డి

హైదరాబాదు, సెప్టెంబరు 11: ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడిక్కడ నుండి విమానంలో ఢిల్లీకి వెళ్ళారు.

రాష్ట్రంలో భారీ ఎత్తున దుర్భిక్ష నివారణ చర్యలకు రు. 22 కోట్లు విడుదల

హైదరాబాదు, సెప్టెంబరు 11: రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర దుర్భిక్షం కారణంగా ప్రజలు పడుతున్న బాధలను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీయెత్తున సహాయ చర్యలు ప్రారంభించింది. ఇందుకుగాను రు. 22 కోట్లను మొదటి విడతగా విడుదల చేసింది. జిల్లాకు 2000 టన్నుల వంతున 40 వేల టన్నుల ఆహార ధాన్యాలను పంపిణీ ఆహారం వధకం కింద కేటాయించింది. వీటన్నిటితోపాటు ఆ యా శాఖలకు ప్రణాళిక వ్యయంక్రింద తగినన్ని నిధులను కేటాయించింది.

దుర్భిక్ష నివారణ చర్యలను స్వయంగా పర్యవేక్షించేందుకు ఈ నెల 23 నుంచి ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి జిల్లాలలో పర్యటిస్తారు. ఈ కార్యక్రమం అమలులో ఏదురయ్యే చిక్కులను ఆయన అక్కడికక్కడే పరిష్కరిస్తారు. ఆ యా మంత్రులకు కేటాయించిన జిల్లాలలో పర్యటించవలసిందిగా వారిని ఆయన కోరారు. వారు కనీసం జిల్లా లోపట్టు ప్రాంతాలలో కనీసం మూడు రోజులపాటు పర్యటించి, దుర్భిక్ష నివారణ చర్యలు పర్యవేక్షించి, వాటిని సమన్వయిస్తారు.

వివిధ శాఖల మధ్య ఈ విషయమై సమన్వయాన్ని సాధించేందుకు సంఘ సంక్షేమశాఖ కార్యదర్శి శ్రీ టి. ఎస్. రామన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. వెంటనే దుర్భిక్షానికి గురైన ఉళ్ళాలలో పర్యటించమని ప్రభుత్వం ఆయనను కోరింది. దుర్భిక్ష నివారణ చర్యల అమలు క్రమంగా, చురుకుగా జరిగేందుకు ఆయా శాఖల అధిపతులకు, జిల్లా కలక్టర్లకు తగు సూచనలు చేశారు.

దుర్భిక్షాన్ని ఎదుర్కొనడానికి రాష్ట్ర ప్రభుత్వం తన శక్తినంతా సమీకరించి పని చేస్తోంది. ఏ ప్రాంతము, ప్రజలో యే వర్గము బాధపడకుండా చూడటమే లక్ష్యంగా పెట్టుకుంది.

మారుతి కేసు విచారణ: ఇందిరా గాంధి సవాల్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11 మారుతి కేసును ప్రత్యేక కోర్టుకు బదిలీ చేస్తూ జారీచేసిన ప్రకటన పార్లమెంటుకు సమర్పించవలసిన, ఆ కేసును విచారించే అధికారం ప్రత్యేక కోర్టుకు లేదని శ్రీ యస్. యల్. జైన్ ప్రత్యేక కోర్టులో శ్రీమతి గాంధి సవాలు చేశారు.

ఇద్దరు పబ్లికు ప్రాసిక్యూటర్ల నియామకాన్ని అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఆ కేసులో హాజరయేందుకుగలఅధికారాన్ని శ్రీమతి గాంధి న్యాయవాది ప్రశ్నించారు.

శ్రీమతి గాంధితోపాటు ఆమె సహాయకుడు శ్రీ ఆర్. కె. ధావన్ సి. బి. ఐ. మాజీ డైరెక్టర్ శ్రీ డి. సేన్ న్యాయవాదులు కూడా ఈ ప్రశ్నలను లేవనెత్తారు.

కేసు బదిలీకి సంబంధించిన అభ్యంతరాన్ని గురించి తమ సమాధానం తప్పక దాఖలు చేయగలమని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. రెండవ వివాదాంశంపైన మాత్రం వాదప్రతివాదాలు సాగాలి.

జూలై 9 నుంచి 10 వ తేదీ వరకు తర్వాత ఆగస్టు 20 వ తేదీన పార్లమెంటులో మారుతి కేసు బదిలీ ప్రకటన సమర్పించేందుకు ప్రభుత్వానికి అవకాశం ఉన్నదని శ్రీమతి గాంధి, శ్రీ డి. సేన్ న్యాయవాదులు తమ దరఖాస్తులో పేర్కొన్నారు.

అంగోలా అధ్యక్షుని మృతి

లాండా, సెప్టెంబరు 11: అంగోలా అధ్యక్షుడు అగోస్టినో నెటో మరణించినట్లు అంగోలా పాలనా వర్గం పొలిటికల్ బ్యూరో అధికారికంగా ప్రకటించింది.



అకాలీదళ్‌లో చీలిక: బాదల్ ప్రభుత్వం బద్దలయ్యే ప్రమాదం

చండిగడ్, సెప్టెంబరు 11 పంజాబ్ అకాలీపక్షంవారి విశ్వాసాల పొందలేకపోయిందని పార్టీ అధ్యక్షులు శ్రీ జగదేవ్ సింగ్ తల్వాండి చేసిన నవాలును ముఖ్యమంత్రి ప్రకాశ్‌సింగ్ బాదల్ అంగీకరించారు.

విలేకరులతో మాట్లాడుతూ శ్రీ బాదల్ నిరాధార నిస్పృహాలకు లోనై శ్రీ తల్వాండి ఈ విధంగా నవాలు చేసినట్లు వర్ణించారు. ఎన్నికకు రోజే నిర్ణయించి సమావేశంలో పరిశీలకులుగా న్యాయపరిశీలించడానికి రావలసిందిగా పంజాబ్ హరిచంద్ సింగ్ లంగోవాల్ జి. ఎస్. టోహ్రాలను కోరారు. ఈ ఇద్దరూ అగ్రనాయకులు తటస్థులు అని తెలిపారు.

అధికార పక్షం లోపలి అకాలీదల్‌లో విభేదాలు సోమవారం తీవ్రతరం అయినట్టు ఆకాలీ నాయకులలో ఒకరు అన్నారు. మహాసభలో బయటకొచ్చాయి. అమృత్‌సర్‌కు 40 కి. మీ. దూరంలో ఖదూర్‌సాహెబు వద్ద జరిగిన ఈ సభలో శ్రీ తల్వాండి మాట్లాడుతూ బాదల్‌వర్గంవారు రిక్విజిషన్ ప్రతిపాదన చేయడాన్ని విమర్శించారు పార్టీని విచ్ఛిన్నంచేసే వర్గాలా వర్గించారు పార్టీ సర్వసభ్య సమావేశం జరపడానికి తాము సముఖులుగా వున్న సమయంలో రిక్విజిషన్ ప్రయత్నం అర్థరహితమని చెప్పారు. మంత్రివర్గవాదులు పార్టీ అధ్యక్షుడని చేసుకోడానికి క్రమ్ములాట సాగిస్తున్నారని శ్రీ తల్వాండి ఆరోపించారు. ముఖ్యమంత్రి శ్రీ బాదల్ శాసనసభ పార్టీ నిస్పాసాన్ని పొందాలి నవాలు చేశారు. అకాలీనాయకులలో కొందరు తమ సమర్థులు రేకెత్తించడానికి జనతాపార్టీ ప్రయత్నిస్తోందని అన్నారు. స్వార్థపరులు అకాలీదల్‌లో మొదట్నుంచీ ఉంటూనే వున్నారని, వారు పార్టీని వెన్నుపోటు పొడుస్తారని హెచ్చరించారు. జనతాపార్టీ అకాలీ వ్యతిరేక వైఖరిని విమర్శించారు. శ్రీ తల్వాండీగారినే లెవెన్యూమంత్రి శ్రీ జీవన్‌సింగ్ ఉమ్రానంగల్ సభనుంచి నిష్క్రమించారు. అంతకు ముందు ఆయన చరణ్‌సింగ్‌కు అకాలీమద్దతు ఇవ్వడానికి నిరసించారు. ఎన్నికల అనంతరం ప్రధాని కాగలవారు శ్రీమతిగాంధి లేదా శ్రీ జగజీవన్‌రాం మాత్రమే నన్నారు.

గుండ్రా ప్రబంధకు కమిటీ అధ్యక్షులు శ్రీ గురుచరణ్‌సింగ్ టోహ్రా పార్టీలో ఐక్యత కాపాడాలనిఉద్బోధించారు.

హెవీ వెహికల్స్ ఫ్యాక్టరీ, అవడి, మద్రాసు-600054

సీనియర్ సర్వీస్ గ్రేడ్-II కావలెను

ఈ ఉద్యోగం కేవలం షెడ్యూల్ కులం వారికి మాత్రమే కేటాయింపబడినది.

జీతము స్కేలు : రు. 425—15—560—ఇబి—20—640.

అర్హతలు, అనుభవం : (1) మెట్రిక్యులేషన్ లేదా తత్సమానమైన దానిలో ఉత్తీర్ణులై వుండవలెను. (2) సీనియర్ నర్సింగ్ మరియు మిడ్‌వైఫరీ డిప్లొమా సర్టిఫికేటు గల్గి వుండవలెను. (3) నర్స్ మరియు మిడ్‌వైఫ్‌గా రిజిస్టరై వుండవలెను. (4) అర్హత ఉన్నవీడుగు గుర్తింపబడిన ఆస్పత్రిలో ఒక సం. అనుభవం గల్గి వుండవలెను. (5) హిందీ మరియు స్థానిక భాష తెలిసివుండుట అవసరం.

వయో పరిమితి : 1979 జూలై 15 నాటికి 25 మరియు 40 సం. ల మధ్య వుండవలెను. మాజీ—సైనికోద్యోగులకు నిబంధనల ప్రకారం గరిష్ట వయోపరిమితి సడలింపబడును.

దరఖాస్తులను తెల్ల కాగితంపై (1) పేరు 2) చిరునామా (శాశ్వతపు మరియు ప్రస్తుతపు) (3) పుట్టిన తేది (4) జాతీయత (5) మతం (6) షె. కులం చెందినవారా? అయితే వర్గం పేరు 7) అర్హతలు మరియు అనుభవపు వివరాలు తెల్పుతూ సెర్టిఫికేట్స్ మరియు కమ్యూనిటీ సర్టిఫికేట్ నకళ్లను జత పర్చి సదరు దరఖాస్తులను జనరల్ మేనేజర్, హెవీ వెహికల్స్ ఫ్యాక్టరీ, అవడి, మద్రాసు—600054 అను చిరునామాకు వ్రాసి ఈ ప్రకటన తేదీ లగాయతు 15 రోజులలోగా చేరునట్లు పంపవలెను. ప్రభుత్వ/ సెమి—ప్రభుత్వ/ ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రస్తుతం పని చేస్తున్నవారు తమ దరఖాస్తులను సరియైన మార్గంలో పంపవలెను. అలా చేయనంతట, వారి దరఖాస్తులు పరిశీలింపబడవు.

పిదట్మైన సిఫార్సు సంపాదించుకున్నవారు అది అనర్హతగా పరిగణించబడును.

davp 685(340)/79

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

నెం. ఎ/79 తేది 4-9-79

ఈ క్రింద తెలియజేసిన పనికి సీలు చేసిన టెండర్లను, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్/డబ్లింగ్, తిరుచినాపల్లి రైల్వే, గుంతకల్ వారికి 10.10.79 వ. 3—00 గంటల వరకు పంపించి అదే రోజు వ. 3—30 గంటలకు తెరువబడుతుంది. ఇతర వివరములను టెండరు ఫారములలో తెలియజేస్తుంది. వీటిని 10.10.79 తే. 12 గంటల వరకు విక్రయించెదరు.

పని పేరు— రాయల తెరువు మరియు గుత్తి పట్టణ జంట రైల్వే మార్గం నిర్మాణము: జక్కల తెరువు స్టేషను—కత్తనగారి నిర్మించబడిన స్టేషను భవనమును, రెండవ తరగతి విశ్రాంతిగది, రిజర్వేషను, బ్యాగేజీ రూమును, జనరేటర్ రూమెతో బాటు 4 పీట్లు గల త్రాగునీరు 2 పెట్టు (విరిచెట్టు) నిర్మించుట. మరియు టెండర్ 267300 నుంచి 267962 వరకు రోడ్డును వర్కింగుట. రైల్ కలిపి ప్లాట్‌ఫారంలకు పర్మనెంట్‌గా మరియు తాత్కాలికంగా మరియు పి. పి. కట్టెలాన్ని.

పని నమూనాలు విలువ రు. 69589/-

ధరాలుతో డిపాజిట్ రు. 1800/-

టెండరు ఫారము విలువ రు 5—22 (ఇరు రూపాయలు ఎనిమిది రూపాయల మాత్రం) వెయ్యింగా టెండరు ఫారములు తీసుకొనుటకు వెల్లించవలెను. లేదా పోస్టు ద్వారా పొందుటకు రు 10—22 (పది రూపాయల ఇరవై రెండు పైసలు వెల్లించవలెను.) ఈ డబ్బు తిరిగి యివ్వబడదు. ఈ డబ్బును డివిజనల్ క్యాషియర్, సౌత్ స్టేషన్, ద.రైల్వే, బెంగుళూరు— 560046 వారికిగాని, దక్షిణ రైల్వేలోని ఏ స్టేషనుమాస్టరుకైనవగలెల్లించి వారి నుంచి తీసుకోవ రసీదును, అభ్యర్థనలో జతపర్చి టెండరుఫారములకోసం పంపవలెను.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి!

విజయవంతమైన 10 వ సంయుక్త వారము!

— రోజూ 3 ఆటలు —
2.30 6:00 & 9.00

మదర్‌ఇండియా 35 ఎంఎం

నిండుగర్భిణి — హైదరాబాదు
అతిరథ 3 రోజులు మాత్రమే

అంజలి (సికిందరాబాదు)
ప్రభాత్ (నిజామాబాదు)
అన్నపూర్ణ (జగిత్యాల)

విజయవంతమైన 11 వ సంయుక్త వారం



శాంతి నిండుగర్భిణి (హైదరాబాదు)
రోజు 3 ఆటలు 2.30 6.00 & 9.00

నటరాజ్ 70 ఎం.ఎం., ఏ/సి సికింద్రాబాద్ (రోజు ఉదయం 11 గంటలకు)
అత నిండుగర్భిణి, హైదరాబాద్ (రోజు ఉదయం 11—30 గంటలకు)
రోజ్ (కరీంనగర్) **కృష్ణకళామందిర్** (వరంగల్)
—ఎస్.ఎన్.ఎ. పి. రిలీజ

నేడు 70 వ రోజు

సంగం తుంబరికూల్, హైదరాబాద్ — **రాజేశ్వర్** సికిందరాబాద్
రోజు 3 ఆటలు — 2—15 5—45 & 9—00

రామా (వరంగల్) **నటరాజ్** (నిజామాబాదు) **నర్తకి** (ఖమ్మం) **వెంకటేశ్వర** (కరీంనగర్)
— ఎస్.ఎన్.ఎ. రిలీజ

1900 గ్రామాలకు విద్యుదీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: దేశంలోని 10 రాష్ట్రాలలో 1900 గ్రామాలలో విద్యుదీకరణ చేయడానికి ఉద్దేశించిన 20 కొత్త పథకాల అమలుకు రూ. 10 కోట్ల రుణ సహాయం ఇవ్వడానికి గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ ఆమోదించింది.

ఈ 10 రాష్ట్రాలు : ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, జమ్మూ— కాశ్మీర్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్.

ఈ పథకాల ద్వారా 5700 పంపుసెట్లు సెట్టింపు బావులకు విద్యుచ్ఛక్తి లభించడమే కాకుండా, గ్రామీణ పరిశ్రమలకు కావలసిన విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది. (హిం.)

జమాయత్ ఉలేమా నాయకుని అగమనం

హైదరాబాదు, సెప్టెంబరు 11: మౌలానా సయ్యద్ అసాద్ మాద్ని ఈనెల 11వ తేదీన ఢిల్లీనుంచి బెంగుళూరు వెళ్తూ హైదరాబాదు విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగుతారు.

శ్రీ మవులానా మాద్నీకి విమానాశ్రయంలో ఘనస్వాగతం ఇవ్వనున్నారు నగర, జిల్లా జమాయత్ నాయకులను, కార్యకర్తలను రాష్ట్ర జమాయత్ ఉలేమా విభాగం అధ్యక్షుడు శ్రీ మవులానా మహ్మద్ పాషా అభ్యర్థించారు.

విద్యార్థి ఎన్నికల కమిటీ ఏర్పాటుకై వి. సి. కి విజ్ఞప్తి

హైదరాబాదు, సెప్టెంబరు 11: జంటనగరాలలోని కళాశాల విద్యార్థి యూనియన్లకు ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించటానికి విశ్వవిద్యాలయం స్థాయిలో "విద్యార్థుల ఎన్నికల కమిటి"ని ఏర్పాటు చేయవలసిందిగా ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్‌ను డిగ్రీ కళాశాల ప్రతినిధులు అభ్యర్థించారు.

ఆవిధంగా ఒక కమిటిని ఏర్పాటు చేసిన పక్షాన ఉస్మానియాకు అనుబంధంగా ఉన్న 133 డిగ్రీ కళాశాలకు జరిగే ఎన్నికలలో క్రమశిక్షణ పాటించబడటమేగాక శాంతియుతంగా ఎన్నికలు జరగటానికి అవకాశం ఉందని వారు తెలియజేశారు. ఈనెల 28న తేదీలోగా వెంటనే ఎన్నికలు జరిపించవలసిందిగా వీరు వైస్ చాన్సలర్‌ను కోరారు. ఎన్నికల సందర్భంలో సంఘ వ్యతిరేక శక్తులు విద్యార్థి వర్గంలో కలిసే అవకాశం ఉందని, వాతావరణం కలుషితమయ్యే ప్రమాదం ఉందని వీరు విద్యార్థులను హెచ్చరించారు. రాజకీయాలతో సంబంధం ఉన్న విద్యార్థులకు వోటు చేయవద్దని వీరు అభ్యర్థించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి యునైటెడ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ మహ్మద్ షఫీఉల్లా రహ్మాన్ అధ్యక్షత వహించారు. ఎ.ఎన్.ఐ.)

ఆత్మకూరులో నిరుపేదలకు ఇళ్లస్థలాలకై విజ్ఞప్తి

ఆత్మకూరు, సెప్టెంబరు 11: కర్నూలు జిల్లా ఆత్మకూరు పట్టణంలో ఇళ్లులేని పేద, బలహీనవర్గాలకు చెందిన ప్రజలకు యిళ్ల స్థలాలు కేటాయించాలని పట్టణ యువజన కాంగ్రెస్ (ఐ) కమిటీ ఇటీవల ఒక ప్రకటనలో ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశాయి.

సొంత యిళ్లులేని 100 మంది పేదలు తమకు ఈ స్థలాలు యివ్వమని 15 నెలల క్రితం అధికారులకు దరఖాస్తులు పెట్టుకున్నారని, దీనికి సంబంధించిన వివరణ పూర్తియైనదని వీరికి ఎలాంటి సొంత ఆస్తి లేదని ధ్రువపడిందని, అయితే యింత వరకు పట్టాలు మాత్రం పంపిణీ చేయలేదని కమిటీ తెలియజేసింది.

ప్రభుత్వం వద్ద నిధులు లేని కారణంగా యీ కార్యక్రమాన్ని అమలు చేయలేకపోతున్నామని రివిన్యూ డివిజనల్ అధికారి తనకు చెప్పినట్లు పట్టణ యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ ఎం. అబ్దుల్‌రవూఫ్ వెల్లడించారు.

తులేషియాకు ఎం. వి. కృష్ణారావు పయనం

హైదరాబాదు, సెప్టెంబరు 11 మలేషియాలోని ఆంధ్రుల ఆహ్వానంపై ఈనెల 8వ తేదీన రాష్ట్ర మాజీవిద్యామంత్రి శ్రీ ఎం వి కృష్ణారావు కువులాలంపూర్ బయలుదేరారు.

1980 ఏప్రిలో జరిగే రెండవ ప్రపంచ తెలుగు మహాసభకు ప్రాథమిక ఏర్పాట్లలో మలేషియా ఆంధ్రులకు తోడ్పడే నిమిత్తం శ్రీ కృష్ణారావు ఆహ్వానించబడ్డారు. మొదటి ప్రపంచ తెలుగు మహాసభ కార్యవర్గ అధ్యక్షుడిగా ఆయన వ్యవహరించి ఆ సభ జయప్రదం కావటానికి ఆయన ఎంతో దోహదం చేశారు. శ్రీ కృష్ణారావు వెంట శిష్యులు పి. ఎస్. ప్రకాశరావు, నరెళ్ళ వేణుమాధవ్ వెళ్ళారు.

రెండవ ప్రపంచ తెలుగు మహాసభ కార్యదర్శి శ్రీ టి. వి. కె. శాస్త్రి, ప్రముఖులు శ్రీ కృష్ణారావుకు విమానాశ్రయంలో మనగా సిద్ధోకరించారు.

కాకర్ ప్రకటనపై సరోజినీ పుల్లారెడ్డి విమర్శ

హైదరాబాదు, సెప్టెంబరు 11: మారుతి కమిషన్ నివేదిక ఆధారంగా శ్రీమతి గాంధి, శ్రీ సంజయ్ గాంధీలపై చట్టపరిత్యాగ చర్య గైకొనడానికి ప్రభుత్వానికి ఉన్న అర్హతను కాంగ్రెస్ (ఐ) నాయకురాలు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి శనివారం శాసనసభలో ప్రశ్నించారు.

న్యాయధర్మం మీదనే శ్రీ చరణ్‌సింగ్ ప్రభుత్వం కొనసాగుతున్నదని న్యాయశాఖ మంత్రి శ్రీ కాకర్ గురించి కోవాలని ఆమె ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. మారుతి కమిషన్ రాజకీయ ప్రేరేపితమని, శ్రీమతి గాంధిని ఎన్నికలలో పోటీ చేయకుండా అనర్హులని చేయాలనే ప్రయత్నం ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధమని శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి అన్నారు.

—:o:—

జనతా (యస్) సభలో గలభా

చండీగఢ్, సెప్టెంబరు, 11 : జనతా (ఎస్) అధ్యక్షుడు శ్రీ రాజ నారాయణ ప్రసంగించిన మొట్టమొదటి ఎన్నికల ప్రచార సభలో గలభా నివారించడానికి పెద్ద సంఖ్యలకి పోలీసు బలగాన్ని ఉపయోగించవలసి వచ్చింది.

జనంలో ఒక వర్గం ప్రతి ఉపన్యాసకుడిని ఎగతాళి చేస్తూ అడ్డు తగిలారు. ఈ గొడవవల్ల శ్రీ బి. పి. మవుర్య, పంజాబ్ జనతా (ఎస్) అధ్యక్షుడు శ్రీబలదేవ్ సింగ్ ప్రసంగించ లేక పోయారు. శ్రీ రాజనారాయణ్ ప్రసంగం కూడా కొంత సేపు నిలిచి పోయింది.

"గాంధీజీ హంతకులపై" కటిన చర్య గైకొనడంలో పోలీసులు విఫలమైతే తానే సభికుల మధ్యకు దూకి అదుపు చేయవలసి వస్తుందని శ్రీ రాజనారాయణ్ ఒక దశలో హెచ్చరించారు.

—:o:—

ఇరాన్ షా మొదటి భార్య పతిభక్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: దేశ బహిష్కరణ కష్ట పాంది ఇరాన్ నుండి వైదొలగిన ఇరాన్ రాజు షాహ్ వీషాను హత్య చేస్తే, లభించే రెండుకోట్ల డాలర్లను (16 కోట్ల రూపాయలను) షా మొదటిభార్య సురయ్యా తిరస్కరించింది.

షా పిల్లలు కలగని కారణంగా మొదటి భార్య సురయ్యను విడాకులు ఇచ్చి రాడిజాను వివాహం చేసుకున్నాడు. ప్రస్తుతం నాల్గిద్దరు మెక్సికోలో ఉన్నారు. సురయ్య ఏథెన్స్‌లో ఉన్నది.

ఇరాన్‌లోని స్లామిక్ న్యాయాలయాల అధ్యక్షుడు శ్రీ అయుతుల్లా సాదిక్ కాలఖాలా సురయ్యా కనుక షాను హత్య చేస్తే రెండు కోట్ల డాలర్లు ఇవ్వటమే కాక, ఇరాన్‌లో ఉన్నతమైన అధికార పదవిని కూడా ఇస్తారని, లండన్‌లో షా యొక్క ఇరాన్ మిత్రులు వెల్లడించారు.

కాని సురయ్యా ఈ ఆశలకు ప్రలోభపడక వాటిని తిరస్కరించటమే కాక షాకు శత్రువుల విషయంగా తన హెచ్చరికలు కూడా పంపింది.

గుప్త కమిషన్‌పై ప్రాసిక్యూషన్ చర్యకు వీలుందేమో చూడాలి: రాష్ట్రపతికి కాంగ్రెస్(ఐ) ఎం. పి. విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11 : మారుతి దర్యాప్తు సంఘ నివేదిక బయటపడ్డ నందర్భంగా గుప్త కమిషన్‌పై ప్రాసిక్యూషన్‌కు అవకాశముందేమో రాష్ట్రపతి న్యాయశాస్త్ర నిపుణుల సలహా పొందాలని కాంగ్రెస్ (ఐ) ఎం.పి. శ్రీ కల్పనాథరాయ్ కోరారు.

నివేదికను రాజ్యసభ ముందుంచకముందే పత్రికలు రేడియోలలో ప్రచారం జరగడం రాజ్యసభ హక్కులకు భంగం అని, ఈ సందర్భంగా శ్రీ మొరార్జీ, శ్రీ చంద్రశేఖర్ గుప్త కమిషన్‌లపై దర్యాప్తు జరిపించాలని, రాష్ట్రపతి వెంటనే రాజ్య సభను సమావేశపరచాలని శ్రీ రాయ్ అన్నారు.

నివేదిక వెల్లడింపు సమర్థనీయమే : వాజ్‌పేయి

జబ్బల్‌పూర్, సెప్టెంబరు 10 : మారుతి నివేదికలో పేర్కొనబడినవారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని, వీరి ప్రత్యేక వ్యాపార స్థానాలలో విచారించాలని శ్రీ అటల్ బిహారీ వాజపేయి నిన్న ఇచ్చట విలేకర్లతో అన్నారు. అధికార దుర్వినియోగానికి శ్రీమతి గాంధి బాధ్యురాలని కమిషన్ పేర్కొన్నదని ఆమె రాజకీయాలనుండి వైదొలగడం నైతికం అన్నారాయన.

ప్రజా జీవనంలో ప్రముఖ్యంగల ఆరోపణలపై జరిగిన దర్యాప్తుగనుక, ఆ నివేదిక ప్రభుత్వం విడుదల అయిన తరువాతనే, దాని తొలి భాగాన్ని శ్రీ చంద్రశేఖర్ వెల్లడి చేయడం సమర్థనీయమైనదని శ్రీ వాజపేయి అన్నారు. అయితే శ్రీ చంద్రశేఖర్ కు అది ఎలా లభించిందనేది తాము చెప్పజాలమన్నారు.

కోటిపల్లివద్ద గోదావరి కరకట్టకు గండి: ప్రమాదస్థితి

కాకినాడ, సెప్టెంబరు 10: కాకినాడకు సుమారు 40 కిలోమీటర్ల దూరాన కోటిపల్లి సమీపాన గోదావరి కరకట్టకు కూలిపోయిన పరిస్థితంగా ఆ పట్టణపు రాకపోకలు ప్రస్తుతం నిలిపి వేయబడ్డాయి. గోదావరి నీటి మట్టం పెరిగినట్లయితే పెక్కు గ్రామాలు, వేలాది ఎకరాల్లో పని పంటలు మునుపునకు గురి అవుతాయి.

కరకట్టు మూడుఅడుగుల వెడల్పు అంటే ఎత్తు వరకు కూలిపోయింది. సేద్యపు కాలువ కూడి ప్రవహిస్తున్నది పంపివింది.

ఈ గండిని పూడ్చడానికి సత్వర చర్యలు తీసుకోవలసిందిగా వీరు ఇంజినీరు, తదితర అధికారులకు ఆదేశాలిస్తబడినప్పటికీ, పని మందకొడిగా సాగుతున్నది. కేవలం ముప్పయి మంది కూలీలు అక్కడ పని చేస్తున్నారు. ఒక మేస్త్రీ మినహా శాఖ సంబంధమున్నవ పర్యవేక్షణ ఏమీ జరగడం లేదు. కేవలం కాంట్రాక్టర్ పర్యవేక్షణలో పని జరుగుతున్నది.

రామచంద్రపురం మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కమలాదేవి ఈ ప్రాంతాన్ని పలు సార్లు సందర్శించారు. గండిపెడల్పు పెరుగుతున్నదని ఆమె సెప్టెంబరు రెండవ తారీఖున తెలిపారు. ఆ ప్రాంతం తిరిగి సందర్శించిన అనంతరం తెలిపారు. పట్టం పరిమాణాన్ని అర్థం చేసుకోకుండా అమలు పరుస్తున్నట్లు అర్థం చేసుకోవడం జరిగింది. పని సాగించబడుతున్నదని ఆమె అన్నారు.

పని ప్రగతి పట్ల సుందరపల్లి సర్పంచ్ శ్రీపాటి రామచంద్రరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. కరవు పరిస్థితుల కారణంగా ఆ ప్రాంతంలో రాళ్లు పుష్కలంగా లభించగలదని ఆయన తెలిపారు. పరదలు ఎస్తే వాటిని అయిన ప్రాంతం అంతా నుంపునకు గురి అవుతుందని ఆయన చెప్పారు. గంగవరం, గుండెపల్లి, కోటిపల్లి, దంగేరు, కూడిపుడి, భీలాంతరం, ఎదపితవరం, దొడ్డంపేట, కుయ్యేరు, పేకేరు, నల్లారం, తుడుపూడి మొదలయిన ఆయా గ్రామాలకు దెబ్బ తగులుతుందని ఆయన వెల్లడించారు. భారీ వర్షాలు పడినా పరిస్థితులు ప్రమాదకరం కాగలదని ఆయన అన్నారు.

కాంగ్రెసు (ఐ) పార్లమెంటరీ బోర్డులో దీక్షిత్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 ఇందిరా కాంగ్రెసు పార్లమెంటరీబోర్డులో మాజీ కేంద్రమంత్రి శ్రీ ఉమా శంకర్ దీక్షిత్‌ను కూడా చేర్చుకోవడానికి శ్రీమతి ఇందిరా గాంధి యోచిస్తున్నట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తోంది.

ప్రస్తుతం 8 మందిగల పార్లమెంటరీ బోర్డులో శ్రీమతి గాంధి కాకుండా శ్రీకమలాపతి త్రిపాఠీ, శ్రీ అనంత ప్రసాద్ శర్మ, శ్రీ నూర్ కాసిం, సి. వి. నర్సింహారావు, సర్దార్ బూటాసింగ్, అబ్దుల్ రహ్మాన్, అంతూలే మొదలైన వారు సభ్యులుగా ఉన్నారు.

కీలకమైన నిర్ణయాలను, విధానాలను రూపొందించడంలో పార్లమెంటరీ బోర్డు నిర్ణయమే తుది నిర్ణయం. ఎన్నికల సమయంలో మరో 8మంది ఇందులో చేర్చబడతారు. అభ్యర్థులను ఎంపిక చేయడం మొదలైన సమస్యలను ఈ బోర్డు నిర్వహిస్తుంది. ఈ 8మంది సభ్యులను వచ్చే సెప్టెంబర్ 12, 13 తేదీలలో జరిగే కాంగ్రెస్ మహాసభలలో ఎన్నుకుంటారు. — హిం. స.)

తగినవయస్సురాకముందే తల్లులవుతున్న బాలికలు

(హిందూస్థాన్ సమాచార్)

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 : ఈ రోజులలో ఆహార, ఆరోగ్య విధులను బట్టి పన్నెండు, పదమూడు సంవత్సరాలకే తల్లులవుతున్న బాలికల పరిస్థితి శోచనీయంగా ఉన్నదని, ఈ సమస్య గురించి జరిపిన సర్వేలో తెలిసింది. ఈ సర్వే ప్రకారం ప్రపంచం మొత్తంమీద ఒక కోటి, 30 లక్షల మంది బాలికలు వయస్సు ఇంకా రాకముందే తల్లులైయ్యారు. ప్రపంచం ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనేక నిష్ఠుర సమస్యలలో ఇది కూడా ఒకటైంది. నీ దేశంలో కూడా ఇలాంటి సామాజిక సమస్య లేర్పడినప్పుడు దాని వెంట ఇంకా అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని సర్వేవారు తెలియజేశారు.

అమెరికాలో మాతృత్వం పొందుతున్న ప్రతి ఐదుగురు మహిళలలో ఒక బాలిక ఉంటున్నది.

మాస్కో, జపాన్‌కు చెందిన గ్రామీణ ప్రాంతాలలో, బస్తీలలో సంరక్షకులకు ఇదొక పెద్ద సమస్యగా కూర్చుంది.

సోవియట్ సంఘంలో గడచిన పది సంవత్సరాలలో ఈ రకంగా బాలికలు తల్లులవటం మూడుశాతం నుండి 9 శాతం వరకు పెరిగింది.

తూర్పు జర్మనీలో 1963 నుండి ప్రతి 8గురు మహిళలలో ఒక బాలిక ఉంటే 1973 నాటికి ప్రతి 4 గురిలో ఒకరిగా మారి ఉన్నది.

ఈ రకంగా బాలికలు తల్లులవటానికి కారణాలు అన్వేషించగా తేలిందేమిటంటే — తక్కువ వయస్సులోనే, అడపిల్లలు ఎదిగి, వికసించిన పువ్వులలా, వయస్సు పరంగా యువతులవుతారు. మరొక ప్రాణి పుట్టుకకు కారణమైన శక్తి స్త్రీలలోనే ఉండటం వలన, స్త్రీకి, అతి చిన్నతనంలోనే మాతృత్వం దశ కలగటం లేదని, తగినంత పోషకాహారం, లభించటం వలన యవ్వన దశ పన్నెండేళ్లకే బాలికలు తలిని చేస్తోందని, చాలా మంది డాక్టరు అభిప్రాయ పడుతున్నారు. ఇదేకాక కుటుంబ నియంత్రణ గురించి సరైన అవగాహన లేకపోవటం వల కూడా ఇలా చిన్నతనంలోనే తలులు కావల్సి వస్తోందని డాక్టర అభిప్రాయం.

ఇటీవల కెన్యాలో జరిగిన సర్వే ప్రకారం 15 నుండి 19 సంవత్సరాల తరుణీమణులలో ప్రతి ఐదుగురిలో ఏడుగురికి గర్భ నిరోధక జాగ్రత్తల గురించి ఏ మాత్రమూ తెలియదు. దీనివలన తర్వాత గర్భ స్రావాలకు(అబార్షన్) పాల్పడుతున్నారు.

బ్రిటన్, స్వీడన్, ఆస్ట్రేలియాలలో అబార్షన్ చేసుకునే స్త్రీలలో అనేకమంది బాలికలున్నారు.

బాల్యావస్థకు, యౌవనావస్థకు, మధ్యనున్న ఈ దశలో పిల్లలను కనటం వలన ఈ బాలికల ఆరోగ్యం పాడవటమేగాక, బలహీనమైన శిశుజన్మకు కారణమవుతున్నారు. ఇరవై సంవత్సరాలు దాటిన యువతులు ప్రసవించిన శిశువులంత ఆరోగ్యంగా పిల్లలు ఉండటం లేదు.

బ్రెజిల్‌లో ఇలా చిన్న తనంలో పుట్టిన శిశువుల మరణ సంఖ్య అధికంగా ఉన్నది. అమెరికాలో జరిపిన సర్వేలో ఇలాంటి శిశువులు వెయ్యిన 22 మంది మరణిస్తున్నట్లు తెలిపారు.

కాని చిత్రం ఏమిటంటే ఈ దేశాలన్నీ ప్రజా పరిపాలనలో ఉన్నవే. చట్టాన్ని తయారు చేసి అమలు పరచుకోగల శక్తిగలవే. కాని ఈ ప్రభుత్వాలేవీ బాలికల దుస్థితిని గమనించటం లేదు. దానికి తగిన చర్య లేవీ తీసుకోవటం లేదు. వారి రక్షణకు రావాల్సిన శాసనాలేవీ చట్టబద్ధం చేయటం లేదు. ఒక దేశ మూసినాటాటి అమలుగురించి పట్టించుకునే ప్రసక్తే లేదు.

అందుకనే నేడు ఇది ఒక భయంకర సామాజిక సమస్యగా పరిణమించింది.

ఏజెంట్లు కావలెను

వూరు	జిల్లా
ముదిగువు	అనంతపురం
నరసంపేట	వరంగల్
నరసాపూరు	మెదక్
సిరిసిల్లా	కరీంనగర్

మేనేజరు, ఆంధ్రపత్రిక.

EDUCATIONAL

ప్రయివేటుగా హాజరు కండి. బి.కాం., బి.ఎ. (అన్ని సబ్జక్టులు) (శ్రీ వెంకటేశ్వర/నాగార్జున/ ఆంధ్ర మరియు (ఉత్కల్ ఒకేసిట్టింగ్) రెండవ తరగతికి హామీ కలదు. ప్రాస్పెక్టస్‌కు 2 రూపాయలు బి.ఎ.

Shanti Tutorials,
Hanumanpet, Vijayawada-3

విజయవంతమయిన 16 వ సంయుక్త వారం



సాగర్ (ఆబిడ్స్)
స్వామి టాకీస్ సనత్‌నగర్
రోజు 3 ఆటలు: 2.30, 6.00 & 9.00
నటరాజ్ (నల్గొండ)
నర్తకి (ఖమ్మం)
(ఉదయం 11 గంటలకు)

ప్రకటన

కిస్తవాలీ కాని వ్యవహారాలు కాపు 11 3 బ్యాండ్స్ ట్రాన్సిస్టర్ రు. 99/— 5 బ్యాండ్స్ ట్రాన్సిస్టర్ రు. 165/— మీకే కావండి! పంజాయ్ ఎలక్ట్రానిక్స్, దాసుమంతిరం సమీపం, పిలాకురోడ్, విజయవాడ—2. * జాన్‌కర్డ్ ఎలక్ట్రానిక్స్, పిలో దాబాకోస్ స్ట్రీట్‌గేట్ పంచులో, పిలాకురోడ్, విజయవాడ—2.

పేరు మార్పు

విజయవాడ, ద.మ. రైల్వే, OTXRలో O & W కళాశాగా పనిచేయుచు, విజయవాడ-3 పూర్ణానందంపేట, ప్లాట్ నెం. రోడ్ (రైల్వే పంపింగ్ స్టేషన్ సమీపంలో నివసిస్తున్న Syed Allabaksha (S/o. Md. Ismail) అను పేరుగల నేను, నా పేరును MOHAMMED ALLA BAKHASH (S/o Md Ismail) గా మార్చుకొంటున్నట్లు తెలియజేస్తున్నాను. ఇట్లు, [సం] Syed Allabaksha.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీ శాఖ

ఆర్. సి. 15289/77/75 తేది: 5—9—79

కలప వేలము ప్రకటన

ఇందు మూలముగా తెలియజేయునదేమనగా ఆదిలాబాద్ మండలములో ప్రభుత్వ యాజమాన్యమున నరకబడిన కలప ఈ క్రింద వివరింపబడిన ప్రభుత్వ డిపోలలో పెట్టబడియున్న టేకు, మరియు మారుజాతి కలప లాట్లను సెప్టెంబర్ 1979 నెలలో ఈ క్రింద వివరింపబడిన తేదీలలో లాగింగ్ డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ నిర్మల్‌గారిచే బహిరంగముగా వేలము చేయబడును. కావున పాటదారులు ఈ క్రింద వివరింపబడిన తేదీలలో ప్రతి రోజు ఉదయము గం. 9 నుండి వేలమునకు హాజరు కావలసినదిగా కోరడమైనది. మిగతా వివరములైన పేర్కొన్న డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్‌వద్ద పొందగలరు.

డివిజన్ పేరు	లపలాట్లు పెట్టబడిన డిపో పేరు	అమ్మబడు కలప వివరములు మునుపు అడుగులు: టేకు	మారుజాతి	మొత్తం	వేలము తేదీలు
లాగింగ్ డివిజన్ నిర్మల్	1) ఆదిలాబాద్	2000.950	—	2000.950	18.9.79 & 19.9.79
	2) భానాపూర్	868.665	222.987	1091.652	24.9.79
	3) ఇటికియాల్	121.058	362.612	483.670	25.9.79
	4) కడం	150.014	57.523	207.537	26.9.79
	మొత్తం	3140.687	643.122	3783.807	

బి. భూమరాజం
కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్,
ఆదిలాబాద్ సర్కిల్, ఆదిలాబాద్.

DGIPR No. 824/Advt/79

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రామగుండం డివిజను
(ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

కావలెను

ఫార్మాసిస్ట్ ఒక ఖాళీ (రిజర్వు చేయబడినది.

జీతపు స్కేలు: రు. 415—15—490—20—630. ఈ స్కేలుపై కనీసం నెలకు రాగల మొత్తం రాబడులు రు. 630.

అర్హతలు మరియు అనుభవము: అభ్యర్థులు మెట్రిక్ పాసై వుండవలెను. కంపౌండర్ షిప్‌లో గుర్తింపబడిన సంస్థనుండి సర్టిఫికేటు పొంది యుండవలెను. ఏదైన పెద్ద ఆస్పత్రిలో కాంపౌండర్‌గా కనీసం ఒక సం. పని చేసి వుండవలెను.

వయస్సు : 35 సం. ల లోపు.

జీతంతోపాటు, పై ఉద్యోగానికి కాంట్రిబ్యూటరీ ప్రావిడెంట్ ఫండ్, లీవు ట్రావెల్ కన్సెషన్, ఫ్యామిలి పెన్షన్, గ్రాట్యుటీ వగైరా మరియు యాజమాన్యంచే ఎప్పటికప్పుడు ఇవ్వబడు ఇతర అలవెన్సులు వర్తించును.

దరఖాస్తులలో (ఎ) దరఖాస్తు చేస్తున్న ఉద్యోగం పేరు (బి) పూర్తి పేరు, తండ్రి పేరు (సి) వయస్సు పుట్టిన తేది (ఇ) అర్హతలు (ఎస్) ప్రస్తుతపు చిరునామా (జి) శ

జనతా (ఎస్) గెలిస్తే పేదలకు ఎకరం భూమి; ఆవు: రాజ్ హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:

ఎన్నికలలో నెగ్గి, జనతా (ఎస్) అధికారంలోకి వస్తే భూమిలేని ప్రతి పేద కుటుంబానికి ఎకరం భూమి, ఒక ఆవు ఇస్తుందని రాజనారాయణ అన్నారు.

పథకానికి ఎంత ఖర్చవుతుందో తమ పార్టీ లెక్కలు వేస్తుందని విలేఖరుల సమావేశంలో ఆయన తెలియజేశారు. నిత్యావసర వస్తువుల ధరలు వాటి ఉత్పత్తి ఖర్చుకు రెట్టింపు మించకుండా చూడటమే ప్రభుత్వ విధానం కావాలన్నారు.

తమ వర్గం, జనతా (ఎస్) విలీనం కావాలని కోరుకుంటోందని హామీ ఇచ్చిన బహుగుణ, ఇప్పటి ఈ వర్గం సమావేశానంతరం ఎందుకు రాలేదో తప్పనో తెలియడం లేదని, అది తమకు ఆశ్చర్యంగా ఉందని శ్రీ రాజనారాయణ అన్నారు. కలం మింగి పోయాక పంచింగం లేదని శ్రీ బహుగుణపై ఆయన వెగటు చేశారు. కనుక జనతా ఎస్‌లో విలీనం కావాలని తొందరగా చేయాలని ఆయనను కోరారు.

ఈ విషయమై శ్రీ బహుగుణ వర్గం విలీనానికి అనుకూలంగా నిర్ణయం చేసినట్లయితే జనతా (ఎస్) కొత్త పేరు ప్రకటించి వాడు మన మన విరోధి) అనే నినాదాలను వప్పుడే తమ నిర్ణయం గూడా ఆయన ప్రకటించదలిచారని తమకు విశ్వసనీయంగా తెలిసిందని రాజ్ చెప్పారు. ఆకోబరు 2దాకా ఆగకుండా ఇప్పుడే ప్రకటించడం మంచిది అన్నారు.

కొత్త పార్టీకి శ్రీ చరణ్‌సింగ్ అధ్యక్షుడుగా ఉంటారని కూడా ఆయన విశదం చేశారు. పార్టీ అధ్యక్షుడుగాను, ప్రధానిగాను ఆయనే ఉంటారని చెప్పారు. ఎన్నికలు ముగించేదాకా పార్టీ బాధ్యతలను ఆయనే నిర్వహిస్తారని అన్నారు.

ఒకే పార్టీగా, ఒకే వాయకుడు, ఒకే కొత్త పార్టీ ఎన్నికలో పోటీ చేస్తుందని, రాబోయే పార్టీ ప్రాథమిక సభ్యత్వం పెంచటం జరగదని, కేవలం అరతల ప్రతిపాదిక అభ్యర్థులను ఎంపిక చేస్తారని చెప్పారు.

"మూసివేవాలా ఖాయిగా లూట్ వేవాలా జాయిగా సంపాదించే వాడు అనుభవిస్తాడు, దోచుకునే వారు పోరాడు," బోపెనాన్ "రోటీయే, బహి హమారా నాంబా కిస్కా రితం లేసేవాడే మా సోదరుడు) (బో అనరోంకీ కమాసే లూటే వహిహై హమారే దుష్మన్. ఇతరుల నోళ్ళుకొట్టి జీవించే వారే మన శత్రువులు) అనే నినాదాలను పార్టీ కార్యకర్తలకు శ్రీ రాజనారాయణ అందించారు.

మల్లేపల్లిలో విద్యార్థులచే బస్సు దగ్ధం

హైదరాబాద్, సెప్టెంబరు 11

మల్లేపల్లి ప్రాంతంలో విద్యార్థి ప్రదర్శకులు నేడు ఒక ఆర్. టి. సి. బస్సును తగలబెట్టారు.

ధూల్‌పేట ప్రాంతంలో గతరాత్రి జరిగిన ఘర్షణలో అన్వరుల్ ఉలూం కళాశాల విద్యార్థులు ఇద్దరు కత్తిపోటుకు గురైనారు. ఈ సంఘటన నేపథ్యంలో నిరసనగా విద్యార్థులు ఇవాళ కళాశాలకు హాజరు కాలేదు. ఆర్. టి. సి. బస్సులపై రాళ్ళు రువ్వారు. ఆ బస్సుల అద్దాలు పగిలిపోయాయి. ఒక బస్సుకు నిప్పు అంటించారు. ఈలోగా అన్నిమావకదళంవారు అక్కడికి వచ్చి బస్సు పూర్తిగా దగ్ధం కాకుండా ఆపగలిగారు. సీటు, బాటరీ మాత్రం కాలిపోయాయి.

ఈ విషయం తెలియగానే పోలీసులు అక్కడికి వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

కాంగ్రెసు (ఐ) అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ కర్నూలు పట్టణంలో ప్రాంతీయ ఉర్దూ అకాడమీ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో తీసిన చిత్రం. ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి కూడా వున్నారు.

కేంద్రవిశ్వవిద్యాలయం సక్రమ నిర్వహణ: కరణ్ సింగ్ హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 11:

కేంద్రప్రభుత్వం ఎక్కడ నెలకొల్పిన హైదరాబాదు విశ్వవిద్యాలయంలో బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది నియామకాలలో ఆంధ్రప్రాంతం వారికి అన్యాయం జరిగిందని శాసనసభ్యుడు శ్రీ సాలదుర వెంకట్రావు ఇవాళ ఉదయం కేంద్ర విద్యాశాఖమంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ దృష్టికి తెచ్చారు.

1970 లో ప్రత్యేకాంధ్ర ఉద్యమం జనంతరం, జంటనగరాలో ఆంధ్రప్రాంతం వారికి విద్యావకాశాలు కలుగకోయాలనే ఉద్దేశంతో హైదరాబాద్ విశ్వవిద్యాలయం స్థాపించబడింది. కేంద్రపాలిత ప్రాంతంగా ఈ విశ్వవిద్యాలయం స్థాపన జరిగినప్పటికీ, అది ఏర్పాటుచేయబడిన లక్ష్యం నెరవేరడం లేదని శ్రీ వెంకట్రావు లేక్‌వ్యూ అతిథిగృహంలో కేంద్ర మంత్రిని కలుసుకుని తెలియజేశారు. ఈ విశ్వవిద్యాలయం నూతన రాలు కూలంకషంగా పరిశీలించి, దానిని పెరుగుపరిచే చర్యలు తీసుకోవలసిందిగా ఆయన కేంద్రమంత్రిని కోరారు.

హైదరాబాద్ విశ్వవిద్యాలయం సక్రమంగా జరిగితే నడిచేందుకు చర్యలు గైకొనగలమని హామీ యిచ్చారు.

కడప లో బస్సులపై రాళ్ళు

కడప, సెప్టెంబరు 11:

వారం రోజులుగా సమ్మె సాగిస్తున్న వివిధ కళాశాలల, హైస్కూళ్ల విద్యార్థులు 10 వ తేదీన ఆర్. టి. సి. బస్సులపై రాళ్లు విరిసి నష్టం కలిగించారు. పోలీసులు వచ్చే లోగా చెదరిపోయారు.

జూనియర్ కాలేజీ పరీక్షలకు హాజరైన విద్యార్థులందరూ ఉత్తీర్ణులయినట్లు ప్రకటించాలని, స్థానిక కళాశాలలో ఖాళీగా వున్న అధ్యాపక ఉద్యోగాలను భర్తీ చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

విద్యా మంత్రి శ్రీ భవనం వెంకట్రామారెడ్డిని ఇటీవల కలుసుకుని ఒక వినతిపత్రం సమర్పించామని విద్యార్థులు ఒక ప్రకటనలో తెలిపారు.

ఆదోనిలో విద్యార్థుల సమ్మె

ఆదోని, సెప్టెంబరు 11: పోలీసులచే ఆరెస్సెస్ భావించబడిన ఆనంతపురం కళాశాల విద్యార్థులకు సానుభూతిగా ఆదోని ఆర్ట్స్ సైన్సు కళాశాల విద్యార్థుల యూనియన్ సోమవారంనాడు సమ్మె జరిపింది.

పట్టణంలోని అన్ని విద్యా సంస్థలు మూసివేయబడినాయి. పాఠశాలలో తినుబండారాల ధరలు తగ్గించాలని, పట్టణాల నుంచి కళాశాల వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కళాశాల విద్యార్థులు డిమాండు చేస్తున్నారు. కళాశాల వరకు బస్సులు నడపటానికి ఆర్. టి. సి. వారు అంగీకరించారు. తినుబండారాల ధరలు తగ్గించే విషయం గురించి హోటల్ యజమానులు పరిశీలిస్తున్నారు. (స్వ. వి.)

ప్రాంతీయ ఉర్దు అకాడమీ: శ్రీమతిగాంధీచే ప్రారంభం

కర్నూలు, సెప్టెంబరు 11:

కాంగ్రెస్—ఐ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ ఇక్కడ ప్రాంతీయ ఉర్దు అకాడమీని ప్రారంభిస్తూ, పేద విద్యార్థులకు ఉర్దు భాషలను భర్తీ చేయాలని కోరారు.

శ్రీమతి గాంధీ పర్యటనలో విద్యామంత్రి శ్రీ భవనం వెంకట్రామారెడ్డి, రెవిన్యూ మంత్రి శ్రీ జనార్దనరెడ్డి, దేవాదాయ మంత్రి శ్రీ వెంగళరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

గోదావరిలో బాలుని మునక

రాజమండ్రి, సెప్టెంబరు 11:

పుష్కరాల చివరి రోజున నిన్న గోదావరిలో స్నానం చేస్తూ పదకొండేండ్ల బాలుడు మునిగిపోయాడు. అధికారులు, పోలీసులు ఆచూకీ తీశారు.

పభుత్వ వాగ్దాన దినం పాటింపు

హైదరాబాదు, సెప్టెంబరు 11:

వైద్య సిబ్బంది నిన్న రాష్ట్ర వ్యాప్తంగా "ప్రభుత్వ వాగ్దాన దినం" పాటించారు. తమ కోర్కెలు నెరవేర్చక ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, అనుపత్రులు ఎదుట నినాదాలు చేశారు.

శాసనసభల ఎన్నికలకు కూడా ఎన్నికల కమీషన్ సంసిద్ధత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

లోకసభ ఎన్నికలతోపాటు అవసరమైతే ఏ రాష్ట్ర శాసనసభ ఎన్నికలనైనా జరుపడానికి సిద్ధంగా వున్నట్లు ఎన్నికల కమిషన్ వెల్లడించింది.

'అటువంటి పరిస్థితి ఏర్పడితే అందుకు మేము సిద్ధంగానే వున్నాం' అని ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ ఎస్. ఎల్. షకధర్ తెలియజేశారు.

ఇప్పటివరకు మణిపూర్, గోవా, పాండిచ్చేరి శాసనసభలకు ఎన్నికలు జరపడానికి నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

గుజరాత్ శాసనసభ ఎన్నికలను కూడా లోకసభ ఎన్నికలతోపాటే జరుపాలనే ప్రతిపాదన వుంది. ఆ రాష్ట్ర ప్రభుత్వానికి యీ విషయం గురించి ప్రాశాంకూడా. వారినుంచి ఇంకా సమాధానం రాలేదు అని శ్రీ షకధర్ చెప్పారు.

కేరళవంటి మరికొన్ని రాష్ట్రాలు కూడా లోకసభ ఎన్నికలతోపాటే శాసనసభ ఎన్నికలు జరుపమని కోరే అవకాశం వున్నదంటూవచ్చిన వార్తల గురించి ప్రశ్నించగా, ఎన్నికలు జరుపడానికి మేము సిద్ధంగా వున్నాం, అంతే లోకసభ ఎన్నికల ప్రకటన చేసేలోపు అభ్యర్థన మాకు చేరాలి అని ఆయన సమాధానం నిచ్చారు.

లోకసభఎన్నికలకుఖంకాతేదీ నిర్ణయించలేదని ఎన్నికలకు ఒక నెల ముందుగా ప్రకటన వెలువడుతుందని ఆయన చెప్పారు.

ఎన్నికలు వాయిదా పడతాయని భయానికి ఆస్కారం లేదని, డిశంబరు 31 నాటికి ఎన్నికల కార్యక్రమం పూర్తి అవుతుందని ఆయన చెప్పారు. అయితే ఇప్పుడే తేదీ నెల డించలేమన్నారు.

ఓటర్ల జాబితాలు పూర్తి అయ్యాయో లేదో చూసుకోవడం, ఎన్నికలకు సంబంధించిన వస్తువులను సేకరించి సమకూర్చడం వంటి చర్యలు జరిగిందో లేదో తెలుసుకోవడం, ఎక్కడైనా వరాలు కురిసే అవకాశం వున్నదేమో చూడడం వంటి అనేక విషయాలున్నాయని ఆయన అన్నారు.

అక్టోబరు నెల మధ్యలో ఎన్నికల తేదీని ప్రకటించగలమని ఆయన చెప్పారు.

కర్నాటక జనతా ఉపాధ్యక్షుడు ఇం. కాం. లో చేరిక

బెంగుళూరు, సెప్టెంబరు 11:

కర్నాటక ప్రదేశ్ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ బి. సత్యనారాయణ సింగ్, కర్నాటక శాసన మండలి మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్. డి. గోవీకార్ జనతా పార్టీకి రాజీనామాచేసి, కాంగ్రెసు (ఐ) లో చేరినట్లు కె. సి. సి. సి. (ఐ) అధ్యక్షుడు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

డి. ఎం. కె.-ఏ. డి. ఎం. కె. అవగాహనకుపట్నాయక్ కృషి

మద్రాసు, సెప్టెంబరు 11: డి. ఎం. కె.—ఏ. ఐ. ఏ. డి. ఎం. కె. ఒక అవగాహనకు వచ్చి కలసి పనిచేయాలన్న పొంచనీయ విషయమై బుధవారంనాడు కేంద్ర ఉక్కు గనుల మంత్రి శ్రీ బిజూపట్నాయక్, డి. ఎం. కె. పార్టీ అధ్యక్షుడు శ్రీ కరుణానిధితో చర్చిస్తారు. కొద్దిరోజులక్రితం శ్రీ పట్నాయక్ తమతో టెలిఫోనులో మాట్లాడుతూ రెండు పార్టీలు ఒక అవగాహనకు రావాలన్న విషయాన్ని ప్రస్తావించి, ఈ విషయమై తనతో చర్చించవలసినట్లు చెప్పారని శ్రీ కరుణానిధి పత్రికలవారికి చెప్పారు.

అయితే తాను శ్రీ పట్నాయక్‌తో ఈ విషయంలో చొరవతీసుకుని నా అంతట నేనేమీ చెప్పజాలనని, తన సూచనకుగల ఆధారమేమిటో తెలుసుకోవడం, ఆయనతో చర్చించిన తరవాతనే నా అభిప్రాయం వ్యక్తం చేయగలనని చెప్పానని తమ పార్టీ ప్రధాన కార్యదర్శిని, పార్టీ ఇతర నాయకులను సంప్రదించిన తరువాతనే నా అభిప్రాయాన్ని చెప్పగలను' అని తెలియజేశానని శ్రీ కరుణానిధి వివరించారు.

ఢిల్లీలో ఇటీవల కలుసుకున్నప్పుడు శ్రీ పట్నాయక్, ఏ. ఐ. ఏ. డి. ఎం. కె. నాయకుడు, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్ ఈ విషయం గురించి చర్చించారని ఆయన చెప్పారు. అయితే శ్రీ రామచంద్రన్ చేస్తున్న ప్రసంగాలు, ఏ. ఐ. ఏ. డి. ఎం. కె. నడిపే అధికార పత్రికలలోని వార్తలు ఈ విషయానికి భిన్నంగా ఉన్నాయని శ్రీ కరుణానిధి తెలిపారు.

తమ పార్టీలని వారెవ్వరూ ఈ విధంగా ఆలోచించటం లేదని శ్రీ కరుణానిధి ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

సూరుతి కమిషన్ నివేదిక ఆధారంగా శ్రీమతి ఇందిగాంధీని ఎన్నికలలో పాల్గొనకుండా చేసే ఎలాంటి ప్రయత్నాన్నైనా తమ పార్టీ వ్యతిరేకిస్తుందని ఈ. వీ. కె. పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎం. కరుణానిధి చెప్పారు. ఈ మేరకు "ఎలాంటి ఆర్డినెన్సు తెచ్చినా డి. ఎం. కె. వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు.

నోరు అదుపులో పెట్టాలి: రాజకీయ వేత్తలకు చరణ్ సలహా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:

నోటిని కాస్త అదుపులో పెట్టుకోవడం రాజకీయవాది ప్రాథమిక లక్షణమని ప్రధాన మంత్రి శ్రీ చరణ్‌సింగ్ సూచించారు.

ఆ మాట అంటూ ఆయన శ్రీ రాజ నారాయణకేసి చూశారు. సభికులు గొల్లున నవ్వారు. పండిత గోవింద వల్లభంత్ 92 వ జన్మదినోత్సవ సభలో శ్రీ చరణ్ ప్రసంగించారు.

కాంగ్రెస్ నాయకుల ప్రవర్తనపై డి. పి. మిశ్రా ఆవేదన: రాజీనామా ఆమోదానికి వత్తిడి

జబల్‌పూర్, సెప్టెంబర్ 11:

కాంగ్రెస్‌పార్టీ కి ప్రధాన కార్యదర్శి పదవికి తాను ఇచ్చిన రాజీనామాను ఆమోదించాలని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత కాంగ్రెస్ నాయకుడు శ్రీ డి. పి. మిశ్రా పార్టీ కార్యదర్శికి వ్రాసిన లేఖలో కోరారు.

1977 ఆగస్టులో ఆయన పార్టీ కి రాజీనామా చేశారు. అయితే రాజీనామాను ఆమోదించమని పట్టుపట్టలేదు. ఇటీవల పార్టీనాయకులు చేసిన పనులవల ఆవేదనకు లోనై ఆయన ఇప్పుడు తన రాజీనామాను ఆమోదించమని పట్టుపడుతున్నట్లు భావిస్తున్నారు.

1977 లో నేను చేసిన రాజీనామాను ఆమోదించండి. ఒకవేళ మళ్లీ రాజీనామా చేయడం అవసరమైతే, దీనిని రాజీనామా లేఖగా భావించండి అని శ్రీ మిశ్రా తన లేఖలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ చరిత్ర అనంతరం మారిన రాజకీయ పరిస్థితి కాంగ్రెస్‌కు తిరిగి నూతన జీవితాన్ని ప్రసాదించగలదని భావించాను. అన్నారు.

కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్సు కాంగ్రెస్ (ఐ) నుంచి బయటికివచ్చి, బెంగుళూరులో కాంగ్రెస్‌వాదుల సభ జరిగినప్పుడు కాంగ్రెస్ కోల్పోయిన గౌరవాన్ని కొంతవరకు సంపాదించుకో గలిగిందికూడా అని శ్రీ మిశ్రా తన లేఖలో పేర్కొన్నారు.

ఈలోగా పిడుగుపాటులా కాంగ్రెస్‌పార్టీ జనతా (ఎస్) లో పొత్తు పెట్టుకోవడం, చరణ్‌సింగ్ మంత్రివర్గంలో చేరాలని కొందరు కాంగ్రెస్‌వారు నిర్ణయించడం జరిగిందని, దీనితో కాంగ్రెస్ జనతా (ఎస్) కు అనుబంధ సంస్థగా మారిందని, శ్రీ వై. బి. చవాన్ వంటి నాయకుడు కేవలం చౌధురి చరణ్ సింగ్‌కు అనుచరుడిగా మారడాన్నిబట్టి ఇది లేటులేట మవుతోంది' అని శ్రీ మిశ్రా వ్యాఖ్యానించారు.

"మన నాయకులు కాంగ్రెస్‌ను పాత మార్చారు. జనతా పార్టీలో విలీనం అయ్యేదాకా పాత కాంగ్రెస్ కేవలం నామమాత్రంగా ఎలా వుందో ఇక మీద కాంగ్రెస్ కూడా అలాగే" అని శ్రీ మిశ్రా అన్నారు.

దక్షిణాదిలో ఈనెల 3వవారం నుంచి జనతా ఎన్నికల ప్రచారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:

దక్షిణాదిలో జనతా ఎన్నికల ప్రచారం ఈనెల మూడోవారంలో ప్రారంభం అవుతుంది.

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో శ్రీ మురార్జీదేశాయి పర్యటించి, ఎన్నికల సభలలో పార్టీ ప్రచారం ప్రారంభిస్తారు. ఈనెల 17 నుంచి 19 వరకు ఆంధ్రప్రదేశ్‌లోను, 23 నుంచి 25 వరకు కేరళ, తమిళనాడులలోను ఆయన పర్యటిస్తారు.

జనతా అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ తమిళనాడు, పుదుచ్చేరిలలో 25 నుంచి 27 దాకా పర్యటించి పార్టీ తరపున ఎన్నికల ప్రచారం చేస్తారు.

రబీ తరుణంలో 50 లక్షల టన్నుల ఎరువుల దిగుమతి

మద్రాసు, సెప్టెంబరు 11:

రబీ తరుణంలో కృషకులకు సరిపోయేటంతగా 50 లక్షల టన్నుల ఎరువులను ప్రభుత్వం దిగుమతి చేసుకుంటుందని కేంద్ర వ్యవసాయశాఖ కార్యదర్శి డా. ఎం. ఎస్. స్వామినాథన్ నిన్న విలేకరులకు ఇక్కడ తెలియచేశారు.

నిరుడు ఈ తరుణంలో 41 లక్షల టన్నుల ఎరువులు మాత్రమే దిగుమతి చేసుకున్నారు.

రామచంద్రపురం, సెప్టెంబరు 11:

రాష్ట్ర విద్యుత్తు, నీటి పారుదలశాఖ మంత్రి కాంగ్రెసు (ఐ) కార్యకర్తలతో పాటు మహిళలు నినాదాలు చేసినవుడు శ్రీమతి గాంధి నవ్వి వూరుకున్నారు. కార్యకర్తలు ఆందోళన తీర్మాన పత్రాన్ని ఆమె అందుకున్నారు. (స్వ. వి.)

కర్నూలు నుంచి పోటీ చేయమని ఇందిరకు విజ్ఞప్తి

కర్నూలు, సెప్టెంబర్ 11

రాష్ట్ర లోక్ సభ ఎన్నికలలో కర్నూలు నుంచి పోటీచేయవలసిందిగా కర్నూలు జిల్లా కాంగ్రెసు (ఐ) శ్రీమతి ఇందిరా గాంధిని అభ్యర్థించింది. మధ్యంతర ఎన్నికలలో కర్నూలు నుంచి పోటీచేయమని శ్రీమతి గాంధిని అర్థించనుంటే సిందిగా ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డిని, ఎ.పి.సి.సి. (ఐ) అధ్యక్షుడిని వారు కోరారు.

ఇటీవల కర్నూలు వచ్చినవుడు శ్రీమతి ఇందిరా గాంధిని ఇక్కడినుండి పోటీ చేయవలసిందిగా కాంగ్రెసు (ఐ) కార్యకర్తలలో పాటు మహిళలు నినాదాలు చేసినవుడు శ్రీమతి గాంధి నవ్వి వూరుకున్నారు. కార్యకర్తలు ఆందోళన తీర్మాన పత్రాన్ని ఆమె అందుకున్నారు.

రంగారెడ్డి జిల్లాలో దుర్భిక్ష నివారణకు రు. 20 లక్షలు

హైదరాబాదు, సెప్టెంబరు 11:

రంగారెడ్డి జిల్లాలో మంచిటి కొరకు, పశుగ్రాసం సరఫరావంటి అత్యవసరపనులు చేపట్టటానికి రాష్ట్ర ప్రభుత్వం రు. 10లక్షల సొమ్ము విడుదలచేసింది.

కలక రేటులో జరిగిన అధికారుల సమావేశంలో కలక రు శ్రీ హెచ్. కె. జాబు యీ సంగతి తెలియచేశారు. జిల్లాలోని 8 సమితులను దుర్భిక్ష పీడిత ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించిందని, ఈ మేరకు బావులను తవ్వటం వంటి పనులు చేపట్టటానికి ప్రతి సమితికి రు. లక్ష కేటాయించటం జరిగిందని శ్రీ జాబు చెప్పారు.

రెవెన్యూ అధికారులు, సర్కిల్ కలెక్టర్ సంతో పాటు సమ్మె కర్చు చేయటం జరుగుతుందన్నారు. తీవ్ర దుర్భిక్షానికి గురైన ప్రాంతాలలో పశుగ్రాసం సరఫరా చేయటానికి మిగిలిన రు. 2 లక్షలు ఉంచినట్లు ఆయన తెలిపారు.

దుర్భిక్ష సహాయకచర్యల నిమిత్తం అధికార, అనధికారులలో తాలూకా స్థాయిలో సలహా సంఘాలను ఏర్పాటు చేయవలసిందిగా ఆయన ఆర్. డి. వోలను, సబ్‌కలెక్టరును కోరారు.

ప్రభుత్వం ఆదనంగా రు. 10 లక్షలు మంజూరు చేసిందని, ఇందులో రు. 5 లక్షలు లోక్కమని, మిగతాది వస్తురూపేనా ఉందని ఆయన చెప్పారు. వ్యవసాయ కూలీలకు పనులు కల్పించటానికి రు. 5 లక్షలు, మరికొంత ప్రభుత్వం కేంద్ర రు. 5 లక్షల వెలువగల వస్తువులు సంపిణీ చేయటం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా కలెక్టరు చెప్పారు.



స్వయంగా తయారు చేసుకున్న కేవలం మూడు మీటర్ల పొడుగు పడవలో ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రాన్ని ఒంటరిగా దాటిన అమెరికన్ నావికుడు గెర్రీ స్పెయిన్ చిత్రం ఇది. వర్జీనియా రాష్ట్రంలోని వర్జీనియా బీచ్ నుంచి 54 రోజులు ప్రయాణించి, ఫాల్‌మౌత్ (ఇంగ్లండ్) చేరుకున్న గెర్రీకి అతని భార్య సారీ ముద్దిచ్చి స్వాగతం చెప్పింది. గెర్రీ తన పడవకు 'యాంకీ గర్ల్' అని ముద్దుగా పేరుపెట్టుకున్నాడు.

రు. 12.5 కోట్ల ఖర్చుతో రాష్ట్ర పోలీసు సిబ్బందికి గృహవసతి

కర్నూలు, సెప్టెంబర్ 11:

రాష్ట్రంలోని పోలీసు సిబ్బందికి రాబోయే రెండు సంవత్సరాలలో గృహ నిర్మాణ పథకాలు కల్పించుకోగలమని ఆంధ్రప్రదేశ్ కేంద్రప్రభుత్వం రు. 12—50 కోట్లు ఖర్చు చేసింది.

గృహ నిర్మాణానికి అయ్యే ఖర్చులో ప్రతి సంవత్సరం 48 నుంచి 75 శాతం వరకు రాష్ట్రాన్ని ఆదుకోవాలని కొన్ని ఇతర రాష్ట్రాలలో జరుగుతోంది. అందుకోసం విధంగా ఆంధ్రప్రదేశ్‌లో పోలీసులకు గృహ వసతి వారి స్థలాలలోనే నిర్మిస్తాం.

కర్నూలు పట్టణంలోని సాయుధ రిజర్వు పోలీసు సిబ్బందికి 130 ఇళ్ళ స్థల పట్టాలను ఐ. జి. పి. శ్రీ ఎం. వి. నారాయణరావు పంచిపెట్టారు. పోలీసు సిబ్బందికి ఇళ్ళ స్థల పట్టాలను పంచిపెట్టటం ఇది మొదటిసారి. పట్టణం పోలీసులలోనున్న ఏడుసార్లు ఎకరాల స్థలంలో ఈ గృహాలు నిర్మించబడతాయి.

బీహారు గవర్నరుగా కిద్వాయ్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:

బీహారు గవర్నరుగా శ్రీ ఎ. ఆర్. కిద్వాయ్‌ని నియమించినట్లు రాష్ట్రపతి భవన్‌నుంచి విడుదలైన ప్రకటన తెలుపుతున్నది.

రమేష్ నాయుడు సంగీత విభావరి

చిత్తూరు జిల్లా పర్వతీ కొండలపై గల రెసిడెన్షియల్ పాఠశాల సహాయార్థం సుప్రసిద్ధ సంగీత దర్శకుడు శ్రీ రమేష్ నాయుడు డిసెంబర్ 2వ తేదీన హైదరాబాద్‌లో సంగీత విభావరి కార్యక్రమం నిర్వహిస్తారు. శ్రీ రమేష్‌నాయుడు ఈ విషయం వెల్లడిస్తూ, కార్యక్రమం ద్వారా వచ్చే సొమ్ములో లక్ష రూపాయలు పాఠశాలకు ఇస్తామని, మిగిలిన మొత్తం జంటనగరాల పిల్లల క్రికెట్ సంఘానికి యివ్వగలమని అన్నారు. పర్వతీ కొండలపై గల పాఠశాల తమ్ము బాగా అభివృద్ధి చేయించిందని శ్రీ రమేష్‌నాయుడు అన్నారు. 30 ఏళ్ల సినీ రంగం అనుభవంలో తాము ఇటువంటి కార్యక్రమం యివ్వడం ఇది రెండవ సారి అని ఆయన వెల్లడించారు.



"పరమవీర చక్ర" బహుమతి పొందిన వదాలిదల వీరుల గౌరవార్థం ఈ శీర్షిక విడుదల చేస్తున్నారు. 1965 నం. భారత పాకిస్తాన్ యుద్ధంలో అనువులుబాసి మరణానంతరం పరమ వీరచక్ర బహుమతి పొందిన క్వార్టర్ మాస్టర్ హవిల్దార్ అబ్దుల్ హమీద్ చిత్రం ఇది.

ఘంటసాల స్మారక చిహ్నంగా రాజధానిలో ఆడిటోరియం నిర్మాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 11:

అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి సందర్భంగా డిసెంబర్ 4వ తేదీకి రాజధానిలో ఆయన స్మారక చిహ్నంగా ఒక ఆడిటోరియం నిర్మాణం చేయాలని ఇప్పుడు పెద్దఎత్తున సన్నాహాలు జరుగుతున్నాయి. తన గాన మాధుర్యంతో మూడు దశాబ్దాల పాటు తెలుగు ప్రజలను ఉర్రూతలూగించిన ఘంటసాల చిరస్మరణీయుడు. శ్రీ ఘంటసాల తమ జీవిత కాలంలోనే హైదరాబాద్‌లో ఒక సంగీత పాఠశాల ఏర్పాటు చేయాలని సంకల్పించి, మ్యూజాకారం ప్రాంతంలో 4 వేల గజాల స్థలాన్ని సేకరించారు. అయితే ఆయన కోర్కె నెరవేరలేదు. ఇప్పుడు అదే స్థలంలో ఘంటసాల పేరిట ఆడిటోరియం నిర్మించాలని సంకల్పించబడింది.

ఆ స్థలాన్ని ఘంటసాల స్మారక సంఘం వశపరుచుకునేందుకు నేపథ్య గాయకులు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, సుశీల, సంగీత నిర్దేశకులు ఎస్. రాజేశ్వరరావు, పెండ్యాల, కె. వి. మహదేవన్, రమేష్‌నాయుడు, నటుడు కె. జగ్గయ్య, కవులు దాశరథి, నారాయణ రెడ్డి ప్రభృతులతో ఒక సంఘం ఏర్పడినట్లు శ్రీ ఆర్. వి. రమణమూర్తి పత్రికా గోష్ఠిలో వెల్లడించారు. ఘంటసాల కుమారుడు నిజయకుమార్ కూడా గోష్ఠికి హాజరయ్యారు. ఆడిటోరియం నిర్మాణానికి ఘంటసాల సలీమణి రు. 50 వేలు లాంఛం యివ్వడానికి సంసిద్ధత ప్రకటించారని, ఘంటసాల గానం చేసిన శ్రీమద్భగవద్గీతపై వచ్చే రాయల్టీ కూడా ఎప్పటికప్పుడు ఆడిటోరియంకు విరాళంగా యిస్తామని శ్రీమతి ఘంటసాల చెప్పినట్లు శ్రీ రమణమూర్తి వెల్లడించారు. విజయవాడలోని ప్రభుత్వ సంగీత కళాశాలను ఘంటసాల పేరిట నామకరణం చేస్తూ, ఆయన మృతి చెందినప్పుడు రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించిన విషయం చదువరులకు విదితమే.

రమేష్ నాయుడు సంగీత విభావరి

చిత్తూరు జిల్లా పర్వతీ కొండలపై గల రెసిడెన్షియల్ పాఠశాల సహాయార్థం సుప్రసిద్ధ సంగీత దర్శకుడు శ్రీ రమేష్ నాయుడు డిసెంబర్ 2వ తేదీన హైదరాబాద్‌లో సంగీత విభావరి కార్యక్రమం నిర్వహిస్తారు. శ్రీ రమేష్‌నాయుడు ఈ విషయం వెల్లడిస్తూ, కార్యక్రమం ద్వారా వచ్చే సొమ్ములో లక్ష రూపాయలు పాఠశాలకు ఇస్తామని, మిగిలిన మొత్తం జంటనగరాల పిల్లల క్రికెట్ సంఘానికి యివ్వగలమని అన్నారు. పర్వతీ కొండలపై గల పాఠశాల తమ్ము బాగా అభివృద్ధి చేయించిందని శ్రీ రమేష్‌నాయుడు అన్నారు. 30 ఏళ్ల సినీ రంగం అనుభవంలో తాము ఇటువంటి కార్యక్రమం యివ్వడం ఇది రెండవ సారి అని ఆయన వెల్లడించారు.

శారదకు సన్మానం

మూడు పర్యాయములు అఖిల భారత స్థాయిలో ఉత్తమనటిగా ఎంపికైన ప్రముఖ నటి శ్రీమతి శారదను కళా విశారద బిరుదుతో అక్టోబరు 21వ తేదీన సన్మానించనున్నారు. ఆటోగ్రాఫ్ పిక్చర్స్ సంస్థ వ్యవస్థాపకుడు శ్రీ రమణ మూర్తి ఈ విషయం వెల్లడించారు.

గంటల పంచాంగం

1979 సెప్టెంబర్ 12 బుధవారం

శ్రీ సిద్ధార్థనామ సంవత్సర భాద్రపద బహుళ అష్టమి రా. 11—41, రోహిణి పూర్తి, వర్జ్యం రా. 10—04 ల 11—42 కు.

1979 సెప్టెంబర్ 13 గురువారం బహుళ అష్టమి రా. 12—01, రోహిణి ఉ. 6—13, వర్జ్యం ప. 12—06 ల 1—47 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొజనరించిన
నరవర యప్రమేయమగు నవ్వనిధానము
నొరులకు నది సాధ్యమగునే
పరమాత్ముని పరమదయ పరమధర్మమునెల్లన్.
(భారతము)

శ్రీసిద్ధార్థనామ సం. భాద్రపదమాస బహుళ నవమి
బుధవారము

ప్రభుత్వం చర్యలు

కేంద్రంలో నడుస్తున్నది అవిధర్మ ప్రభుత్వమే అయినప్పటికీ కొన్ని విషయాలలో చురుకుగా పని చెయ్యటానికి ప్రయత్నిస్తున్నట్లు వార్తలు సూచిస్తున్నాయి. భారత దేశంలోని ప్రధాన రాజకీయ పక్షాలన్నీ, చాలా మంది మాజీ కాంగ్రెస్‌వాదులే; కేంద్ర ప్రభుత్వాన్ని ప్రస్తుతం నడుపుతున్న వారి సంగతి చెప్పనే అక్కరలేదు. ఏ పేరు నిదయినప్పటికీ పెట్టగలదని ఎదురుచూడకుండా విధానాలు ఒక రకంగానే నడుస్తూ వాస్తవిక దృష్టిని తెలుపుతున్నాయి.

ఉంటాయనికూడా చెప్పి చెప్పనవసరం లేదు. సమాజం స్వతంత్రపాలన్ని అమూలాగ్రంగా మార్చివేస్తామనేవారికి తమదేశంలో ఎక్కువ పోటులు పడటం లేదని అనిపిస్తుంది. వారు — దక్షిణ వ్యత్యాసాలని గుర్తిస్తే వాటిమధ్య గీతకు కొంచెం ఎడమ పడుతుగానే వ్యవహరించే విధానాలకి ఇక్కడ ఎక్కువ ఆదరణ లభిస్తుందని మాత్రం అంగీకరించాలి. ఇటువంటి విధానాలు ప్రభుత్వంమీద ఎక్కువ బాధ్యతలు వేస్తాయి. భారత దేశంలో ఉత్పత్తి పెంపుదల, సాంఘిక న్యాయం — ఈ రెండిటికి బాధ్యతని ప్రభుత్వమే స్వీకరిస్తున్నట్లు ప్రభుత్వాన్ని నిర్వహించాలని ఆశించే వారందరూ చెబుతారు. బాధ్యతల నిర్వహణ ఎంత బాగా జరిగింది, జరగుతోందన్న ప్రశ్నలకి సమాధానాలు చెప్పటం కష్టం. అధికారంలో ఉన్నందుకు కేంద్ర మంత్రివర్గం చక్కెర ధరని నిలకడగా ఉండటానికీ, కిరసనాయిలు - డీసెలు ధరలు తగ్గించటానికీ, కొన్ని ధాన్యోత్పత్తుల వెలలు పెరగకుండా చూడటానికీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి. ధరల వృద్ధి ఒక్క దశాబ్దానికే పరిమితమయిన విషయం కాదు. పాశ్చాత్య దేశాలనుంచి తూర్పు యూరోపు దేశాలదాకా ఇది కొన్ని దశాబ్దాలుగా పెరుగుతూనే ఉన్నాయి. కొంతకాలం క్రింద శ్రీమతి గాంధీ "కొంత దవ్యోల్బణం తప్పదని అన్నారు; ఎవరు ఎంత ప్రయత్నించేసి ఏమాత్రం మేలు చెయ్యగలిగినా మంచిదేకాని రాజకీయాధికారం లేని నిస్సహాయ ధర్మ కేంద్ర ప్రభుత్వం ధరలని అదుపులో పెట్టగలదని ఎదురుచూడటం వాస్తవికదృష్టిని తెలుపదు.

బొగ్గు కొరత కారణంగా రెండువందల రైళ్ళ రద్దు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

బొగ్గు కొరత కారణంగా భారత రైల్వేలు 200 జతల రైళ్ళను రద్దుచేసినట్లు రైల్వే మంత్రి శ్రీ టి.ఎ. పయి విలేకరులకు తెలియచేశారు. వీటిలో చాలా రైళ్ళు బ్రాంచి లైన్ల మీద నడిచేవని చెప్పారు.

రైల్వే వద్ద నాలుగు రోజులకు సరిపడిన బొగ్గు మాత్రమే నిల్వ ఉందని, వారం రోజులకు చాలినంత నరుకు నిల్వ చేరినప్పుడు మాత్రమే ఈ రైళ్ళను పునరుద్ధరిస్తారని చెప్పారు.

రైల్వే పనివారికి బోనసు సమస్యను నాలుగు నెలలో పరిష్కరించడం సాధ్యమేనా అని ప్రశ్నించగా, తాము చెప్పలేమని ఆయన అన్నారు. హేతుబద్ధంగా దీనిని పరిష్కరించడం మంచిదనుకుంటున్నామని, రైల్వే పనివారికి బోనసు ఇస్తే, ఇతరులకు కూడా ఇవ్వాలి ఉంటుందని అన్నారు. ఈ ఏడాది పర్మిట్లరూ ఉన్నట్టు తెలిసింది.

బస్సు-టక్కు ఢీ! 16 మంది మృతి

గ్వాలియర్, సెప్టెంబరు 11:

ఆగ్రా వద్ద మధ్యప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ బస్సు ఒక టక్కుకు ఢీ కొనగా నిన్న ఉదయం 16 మంది మరణించారు. మరణించిన వారిలో బస్సు, టక్కు డ్రైవర్లరూ ఉన్నట్టు తెలిసింది.

మారుతీ ప్రాజెక్టుకు తోడ్పడి వుంటే...

హైదరాబాదు, సెప్టెంబరు 11: తాము ఆవు కుమార్తుని మారుతి ప్రాజెక్టుకు సహాయపడటమే జరిగివుంటే, ఆ ప్రాజెక్టుకు పట్టినగతి వస్త్రపరికి పట్టివుండేది కాదని, ఇం.కాం. అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న పేర్కొన్నారు.

అమె తమ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, గుప్తా కమిషన్ నిర్ధారణలను త్రోసిపుచ్చారు. మొత్తం యంత్రాంగం అంతా మారుతికి వ్యతిరేకం అని తమకు తెలిసి ఉండడం మూలాన, దాన్నిగురించి తాము ప్రజలతోనూ వివరించాల్సిందేనని శ్రీమతి గాంధీ పేర్కొన్నారు.

మారుతి పని యిన్నాళ్ళు తాము తమతో ఏనాడూ చెప్పలేదు అని అన్నారు కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఏ. పయి, సోషలిస్టు పార్టీ కార్యక్రమంలో పేర్కొన్నారని, అంటే అ తర్వాత, ఒక బొందాయి వారసత్రికకు అయిన పేరే రకంగా చెప్పారని శ్రీమతి గాంధీ పేర్కొన్నారు.

అరణ్య కాండ

యామిజాల పద్మనాభస్వామి

30 వ సర్గ

కాలపాశ పరిక్షిప్తా
భవంతి పురుషాహి యే
కార్యాకార్యం న జానంతి
కో నరస్తాన్ షడింద్రియాః 15

కాలపాశానికి కట్టుబడిపోయిన పాపులు మనుష్యులలో ఏడు ఇంద్రియ వ్యాపారాలు నశించి కార్యాకార్యాలు జ్ఞానంలేని వాళ్ళై పోతారు.

న ముక్త్వా కర్మ రామం
నయుద్ధ్రకుటం తథః
న దదర్శ మహాపాల
మతి దూరే నిశాచరః 16

రాక్షసుడు రావణుడు నుండి విభీషణ పక్షమునకు వచ్చిన రామబాణములు మిడిసి పడుతూ దాపున ఉన్న పెద్ద మర్రి చెట్టు చూశాడు.

రక్షో ప్రహరణస్యార్థే
నిర్వతో వ్యాత లోకయన్
న తమధ్యాటయామాస
సంధ్యే దశనచ్ఛదమ్ 17

యుద్ధం చెయ్యడమునకే ఆయుధాలు లేవు అంతటా చూస్తూ గుంగబా దాని దగ్గరకు వెళ్ళి పెదవిని నుని పళ్ళతో నొక్కి పూపిరి బిగబట్టి ఆ చెట్టును సమూలంగా పెళ్ళగించాడు.

తం సముత్ క్షిప్యబాహుభ్యాం
వివర్త్య చ మహాబలః
రామ ముద్దిశ్య చిక్షేప
హతస్త్వ మితి చాబ్రవీత్ 18

దానిని అలాగే రెండుభుజాలతో పెళ్ళగించి దిక్కులు మారు (మోగేటు) పెడ బొబ్బ పెట్టాడు. రాముని మీదకి విసిరి గట్టిగా అరిచాడు కూడా.

(సశేషం)

ఇబ్బందులు — తోపాలు

అయ్యా, ఈ సంవత్సరము శ్రీధరరావు పెంచి తోయరు [ఇంజినీర్] పోస్టులు పదోన్నతులు జరిగినది అందు ఉద్యోగస్థుల కన్నా కార్యక్షేత్రం పరిధులు ఉన్నాయి. ఇప్పుడు పేర్లు ప్రాయుటలో పొరపాటు విద్యాలాం లేదా కాదనా కాపీయింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారని ఈ క్రింది పత్రికా వ్యక్తిగా మనుష్యులు వచ్చి. అదేవిధంగా తణుకు శ్రీ కాయతి కృష్ణ ఛాస్టర్యూ డోయిండ పరీక్షకు హాజరై ఉత్తీర్ణులైనవారు నిర్యాత్రి పేరు పి. హెచ్. సూర్యనారాయణ అని ప్రాయుటకు బదులుగా పి. హెచ్. పి. సత్యనారాయణ అని వ్రాసి అభ్యర్థిని ఇబ్బంది పరిచిన చెయ్యుటద్వారా పాంచాలిక విద్యాశాఖ వివులు తమ ప్రతిభను చాటి తన్నారు తమ ఉత్తమ పొదుర్యక్షులను విధాలా పంపుకొన్నారు. అట్టి అభ్యర్థి క్షేత్రప్రతిభత్వ తాలంలో ఉద్యోగము పొందుటకు ప్రభుత్వాధికారులు తిరస్కరించకూడదు. తరువాత వారు ఇబ్బందులకు గురి అగుదురు.

పాంచాలిక విద్యాశాఖాధికారులు ఇలా మంచిని ఇబ్బందులు అనుభవించకుండా తగిన చర్య తీసుకోవలసి వారి విధి, తణుకు.

నాయకుల ఆశయాలు

అయ్యా, మన గాంధి, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, వల్లభాయ్ పటేల్ మొదలగు దేశ నాయకులు ఎన్నో సత్యగ్రహములు చేసి, అవ్యక్షిష్టాలు పడి బ్రిటిష్ ప్రభుత్వమును భారతదేశము నుండి పారద్రోలిరి. ఇట్టి నాయకులు కృషి ఫలితమే మన స్వాతంత్ర్యము. ఇట్టి నాయకులు స్వాతంత్ర్యము వచ్చిన తరువాత హరిజనోద్ధరణకు, అంటరాని తన నిర్మూలనకు, దేశ ప్రజల సౌభాగ్యమునకు ఎంతయో కృషి చేసిరి. కనుక ఇట్టి నాయకులు, ప్రజల సమైక్యతకు, దేశ పురోగమనానికి చేసిన కృషిని దృష్టిలో పెట్టుకుని వారు అనుసరించిన పద్ధతులలో దేశమును పరిపాలించి, భావితరాల వారికి ఆదర్శమునూ నందుకోట్లు దేశమును తీర్చిదిద్దినప్పుడే వారి ఆశయములు నెరవేరి, వారి ఆత్మకు శాంతి కల్గును. కనుక దేశ నాయకులందరు సమైక్యముగా, దేశ భవనములు నిర్మాణము దేశ ప్రగతికి పాటుపడవలసిందిగా కోరుచున్నాను.

ఎం. శ్రీహరిరావు, చేజర్ల, నరసరావుపేట తాలూకా (గుంటూరు).

లేఖలు

వినాయకచవితి

అయ్యా, వినాయకచవితి ప్రత్యేకమంచి కలో వినాయక పండుగ ఆరోగ్య మార్గాలు గురించి శ్రీ సుచంద్రరావు వ్యాఖ్యానిస్తూ ఆదిక పత్రికల పాట ఉపయోగములు గురించి వివరించారు. వారికి నా ధన్యవాదములు. మిగిలిన పత్రికలు గూర్చి కూడ వివరిస్తే తలా కొంతమేలు.

పి.వి. సుబ్రహ్మణ్యశాస్త్రి, తోలకొండ. [ఆం. కో]

అనుసరించదగు విధానము

అయ్యా, 1977 మార్చిలో జరిగిన ఎన్నికలలో జనతా పార్టీకి 31 శాతం వోట్లు, అధికశాతం కాంగ్రెసుకు 39 శాతం వచ్చినప్పటికీ కాంగ్రెసుకు 41 సీట్లు, జనతాకంటే 1 సీటు మాత్రమే వచ్చింది. జనతాకంటే కాంగ్రెసుకు కేవలం 3 శాతం వోట్లు మాత్రమే వచ్చినప్పటికీ లోకసభలో కాని పైన ఎన్నికల విధానము వల్ల అన్ని సీట్లు కాంగ్రెసు కైవశం చేసుకోవడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకు జనతాపార్టీ హేమాహేమీలైన వారిని తన అభ్యర్థులుగా నిలబెట్టింది. రాజకీయ పలుకుబడితోగానీ, అర్థిక సమర్థతతోగాని, కాంగ్రెసుపార్టీ కంటే జనతాపార్టీ అభ్యర్థులు చాలా మెరుగైన వారన్నది అందరికీ తెలుసు. అయినా దిగువ వర్గాల ప్రజల విశ్వాసాన్ని పొందడాన్ని పోయిన కారణంగానే వోటమి సంభవించింది. దీనికి కారణం విధానమే. ఎన్నికలలో అభ్యర్థిగా ఉండుటకు అర్హత, ధనం, కులం, పెద్దరికం పలుకుబడి గీటురాయిగా ఉంటూ, రాజ్యాంగంలో ప్రస్తావించబడిన, హరిజన, షెడ్యూల్ కులాల నిరోధక చట్టాలు, నిరోధక చర్యలలో తమ పేరాలు నిరోధకములనిచ్చిన చోటనూ, దాదాపు పై విధాన ప్రకారంగానే అభ్యర్థులను నిర్ణయించడం జరిగింది.

రానున్న ఎన్నికలలో అభ్యర్థుల నిర్ణయములో జనతాపార్టీ పరిశీలన్యాయాన్ని రూపొందించుకుని క్రింది స్థాయి జనాలలో మరింత విశ్వాసాన్ని పొందగలిగిన వారు మాత్రమే విజయావకాశములు పొందగా లభించగలవు. బలహీన వర్గాలైన మహిళలు, క్రిస్టియన్లు, చిన్న తరహా వ్యవసాయదారులు, కార్మిక, కర్షకులు, స్త్రీలు చేనేత, చేరి వృత్తులవారు, మధ్యతరగతి వ్యాపారస్థులు కొనుగోలు కారణాలతో నియోజకవర్గములలోని పేరుబట్టి తన ప్రతినిధులను ఎన్నుకు. అభ్యర్థులకు నిర్ణయించుటకు అవకాశం ఎంతయినా ఉంటుంది. కేవలం, ధనం, కులం, పెద్దరికాలతో విజయానికి ప్రధాన వస్తువులు కావని. అదేవిధంగా ప్రధాన పదవులలోను, 1977 ఎన్నికలు వచ్చే వరకు పనికు రుణాలు చేస్తున్నాయి.

పైన రాజకీయవాదులలోని కొంత మంది అభ్యర్థులకు ప్రజలు ప్రజాల నిరసించుచున్నారు. తమం కేవలం ధనము తప్ప వారి కోరికలు వారు అలాగే పడుతున్నారు. అట్టివారున్నారో అనే సందేహములు తొలగించుటకు దీక్ష బూనాలి. దిగువ స్థాయి వర్గాలలోని నిర్దిష్ట నేతలు తమ అభ్యర్థులను నిలిపి, పనిచేయుచుందుకు మరింత శ్రమతో పెట్టి, తమ లక్ష్యాన్ని వివరించి చెప్పాలి.

అన్నింటి కంటే ప్రధానమైన విషయం ఒకటే. అది పక్షపాతాలకూ, వాద వాక్పాటవానికీ తావు లేదు. ఈ విధానాన్ని మనం ఎంత శీఘ్రంగా ప్రజలకు వివరించగలిగితే అంత ఫలితం. హరిజన నాయకుడైన బాబూ జగజీవన్‌రామ్‌ను ప్రధానమంత్రి కాకుండా రాష్ట్రపతి, శ్రీమతి గాంధి, తదితర పార్టీల నాయకులు కాంగ్రెసు, జనతా పార్టీల నాయకులు కుట్ర చేశారని, అధికార దాహాన్ని దోపిడ్లతో తాగుతున్నారని శ్రీమతి గాంధి మోతేకి క్రింది నీళ్ళు త్రాగుటకు ఆరాటపడుటకంటే మనవాడైన శ్రీ జగజీవన్‌రామ్‌ను ప్రధానమంత్రిగా చేసి వారి సమాంతర్గతనిచ్చి పొరగించుటలోనే దేశమున పేదరికము నిర్మూలనకు పని అయిన ప్రతిదీకి కాలదని, బడుగు వర్గాలను సమీకరించుటలోనే విజయం ఆధారపడి ఉన్నది.

ఆరికాటి పోనకాలు, జనతాపార్టీ, నీలం— 523 155.

ఇదీ ఎన్నికల స్టంటే

అయ్యా, రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవ రెడ్డి గారిపై లోకసభా మధ్యంతర ఎన్నికలు [illegible] పోటీ పడుతూ ఉండటం [illegible] ప్రజలు [illegible] ఎన్నికల స్టంటు ప్రారంభమైనట్లే చెప్పాలి. మధ్యంతర ఎన్నికలు ప్రజలకు రుణ, జగ్జీవన్‌రామ్‌కు ప్రధాని కావివ్వకుండా చేయడం— పరిపాలన అనే శాస్త్రపతికి గల కుంచేస్థానికి విరుద్ధమనని చెప్పి అలుసుగా ఇంపీచ్ చేయుట ఇక ప్రజలంగా. ఇందులో నీలంగారి తప్పేమీలేదు. ప్రభుత్వాన్ని.

శ్రీ మొరార్జీ మంత్రివర్గం కుండి శ్రీ చరణ్‌సింగ్ తాలుకుని, పిరాయింపు పార్టీపార్టీతో జనతా (ఎస్) పెంచి అన్నారు. కాని జగజీవన్‌రామ్ అంత దాకా రాజీనామా చేసి ఐయిటుపోలేదు లేదు. మొరార్జీతో పాటు జనతాయంత్రి మండలిలో ఒకడుగుపడ జగజీవన్‌రామ్ కూడ పదవి కోల్పోయినట్లే గదా! మరి అతనికి ప్రధానిగా పదవివలా ఇచ్చుకుంటున్నారో పాలక అర్థం కాలాలి. ఇటు చరణ్, ఇందిర పొత్తు తరువు మధ్యలో నిర్వర్గంలని ప్రతిపాలని మన్నుగట్టుకు అధ్యోపరికి మనుగుబాగా మహాడు పాలన పొమ్మలాగా మనుగింపి కట్టుకోట్టేశారు. ఇలా ఇన్ని అడ్డంతలాల వెనుకోట్లేవడం కంటే మధ్యంతర ఎన్నికలే తరువుమని రాష్ట్రపతిగా అనుకున్న తక్షణ నిమిత్తాలలవుయోగించి అందుకే పూనుకున్నారు. ఇంటలో పోలీ కష్టం తరం పిలి పోట్టే గదా!

ఇన్నిటిని బట్టి చూస్తే, అర్థమయ్యేది ఒక్కటే. రేపటి ఎన్నికలలో హరిజనుల కుండి వోటు సంపాదించడానికిగాను శ్రీ— ప్లస్డ్‌గా హరిజనుడైన జగ్జీవన్‌రామ్‌ని ప్రధాని కానివ్వలేదు గనుక వారి అందరి వోట్లు సంపాదించడానికి జగ్జీవన్ని ఇలా రూపొందించుకుంటున్నారంతే. హరిజనులంటే పాపం ఇంకా మనుషుల్లా ఉంటున్నారని వారి భావిస్తున్నారు కాబోలు. వారికి తెలుసు— ఇదీ ఎలెక్షన్ స్టంటే అని.

పుల్లూరు రామకృష్ణయ్య, పుల్లయ్య అమ్మ గుడిపాడి, శ్రీకాకుళం.

'స్వర్గసీమ స్వప్న సీమా ?'

అయ్యా! కథల్లోనూ, పురాణాలలోనూ, గాయాలలోనూ, ఉపన్యాసాలలోనూ భారత భూమి 'స్వర్గసీమ'. మరి ఆ స్వర్గం ఈ రోజు స్వప్నం అయ్యింది కారణం నేటి రాజకీయ పరిస్థితులు.

ఈస్థితిగతులు సామాన్య జనానికి ఎంతో భీతిని కల్గిస్తున్నవి. దేశస్థితి అలోచించి సుస్థిరమైన సద్రభుత్వాన్ని దయచేసి కృపి చెయండి.

ధరలు పెరిగి పాపా తాతి బాధలకు గురి అవుతున్న పేద ప్రజానీకాన్ని స్వేద తీర్చడాన్ని ప్రయత్నించండి. 'ప్రభుత్వం ప్రజల బాధలను మరి పిస్తుంది' అని భావించే ప్రజలకు తగిన పరిస్థితిని కంటతంగా హామీ ఇయకండి.

పాల్కుంట్ల, నవజీవన్ కాలనీ 8 19 కోత్తపేట, మాజీపేట [కృష్ణా].

అభినందనలు

అయ్యా! క్రికెటు విన్యాసి అనగానే గవాస్కర్ పేరు వెంటనే స్ఫురిస్తుంది ప్రతి వాళ్ళకి. మొన్న గవాస్కర్‌అవుటయ్యాడంటే ఎవి వెంటనే తన్నాల పిల్లల దగ్గర నుంచి తత్యోగస్థుల దాకా రేడియోలో వినటమే జరిగేది. గవాస్కర్ కెంపలేని పెట్టుకు పనా అవుటయ్యాడు పరుగుల్లో వచ్చిన విజయ లక్ష్యాన్ని కాపాడవ్వారు గవాస్కర్ 21 పరుగులుచేసి కూడ [illegible] ప్రధాన స్కోరర్ కావడం వల్ల ఇండియా గెలవడం జరిగింది. లేకపోతే ఇండియా ఓడిపోయేదే. ఇలా చెప్పుకుంటే ఆటలో కొన్ని రికార్డులు సాధించి ప్రపంచ క్రికెట్ చరిత్రలో తన స్థానాన్ని సుస్థిర పరచుకున్న గవాస్కర్‌ను ప్రత్యేకించి అభినందిస్తున్నాము. ఇలా ఇంగ్లండ్ టూర్‌లో కూడ బ్యాటింగ్‌లో తీవ్ర విరాళిలోనుండి వాడు. వెంకట్రావుపై కెప్టెన్ బాగా ఆడి విరామం కుదిర్చాడు. 1.0వ రోజు చేతిలో పోయినా ఇంగ్లండు పాలికి పోటీని ఇచ్చిన భారత్ జట్టును అభినందనీయం. ఇదే పద్ధతిలో ఆడితే ఇంగ్లండ్‌పై విజయం సాధించి తీరుతుంది అని ఆశిస్తున్నాము.

మీకు ఇలా బ్యాట్సుమెన్స్ కూడ గవాస్కర్‌కు తోడుగా నిలిచి భారత మన విజయానికి తోడ్పడాలని ఆశిస్తున్నాము.

మనీల్ గవాస్కర్‌కు హృదయపూర్వక అభినందనలు.

— సంగరాజు ప్రసాదబాబు, సంగరాజపురం కృష్ణా, కోర్ జ. ఎ. కామేశ్వరరావు, స్టేట్ బ్యాంకులో ఇండియా (కృష్ణపట్నం బ్రాంచ్) పరవరపాలెం.

ఓవల్ టెస్టు

అయ్యా! భారత ఇంగ్లండ్ జట్ల మధ్య విశ్వ ఓవల్‌లో జరిగిన టెస్టులో భారత జట్టు ఘనవిజయానికి దాదా శ్రమకు వచ్చింది. అత్యంత ప్రతిభావంతంగాడిన మన హీరో గవాస్కర్‌కు హార్దిక పూర్వక కృతజ్ఞతలు. ఈ మాచ్ డ్రాకాకుండా కారణం జట్టు నాయకుడు వెంకట్ వెంగ్‌సర్కార్ అవుటైన వెంటనే కపిల్‌దేవ్ పంపడం తెలివి తక్కువ పని. విశ్వకాప్ మంచి బ్యాట్సుమన్ కపిల్‌దేవు ? అయినా కపిల్ బ్యాటింగ్ ఫార్ములోలేదు. ఈ అప్పుడు వల్లనే భారత్‌జట్టు విజయాన్ని చేజారి పోగొట్టుకుంది. నిజ మేమైనా అత్యంత ప్రతిభతో ఆకర్షవంతంగా ఆడిన గవాస్కర్‌కు భారతజాతినంతటినీ కృతజ్ఞతలు తెలుపుకోవలి.

— జి. వి. శేషు, 62 - బి, అశోక్ నగర్, విజయవాడ - 2.

గవాస్కర్ (ఓవల్) టెస్టు

అయ్యా! భారత్ ఇంగ్లండ్ జట్ల మధ్య ఓవల్‌లో జరిగిన ఆఖరి టెస్టు క్రికెట్‌పై ఎడ్జతిలో గంటోదించటంలో తప్పు లేదనుకుంటాను. కారణం ఇంకా చెప్పాలో గవాస్కర్ (మాన్ ఆఫ్ ది మ్యాచ్) తన బ్యాటింగ్ విశ్వరూపాన్ని ఇంగ్లండు జట్టు కి చూపించేవాడు. ఇలా చెప్పుకుంటే భారత్ విజయం సాధించవలసింది 2వ ఇన్నింగ్స్‌లో 48 పరుగులు చేయవలసిన సమయంలో గవాస్కర్ తన బ్యాటింగ్ బ్యాట్సుమన్ చెలవీ శాస్త్రి కలసి మొదటి వికెట్ పార్టనర్‌షిప్‌కు 21 పరుగులుచేసి విజయానికి కావలసిన పరుగులు చేసి పెట్టాడు. కాని తరవాత (సమయానికి) బ్యాటింగ్‌కు వచ్చిన భారత జట్టులోని బ్యాట్సుమన్స్‌లో వెంగ్‌సర్కార్ తప్ప మిగతా బ్యాట్సుమన్స్ పరుగులు కోసం తడబడి అవుటయ్యారు. భారత్‌కు పరాజయాన్ని కలిగించారు. గవాస్కర్ కెంపలేని పెట్టుకు పనా అవుటయ్యాడు కాబట్టి ఇంగ్లండ్ జట్టు విజయాన్ని చేజారి పోగొట్టుకుంది. నిజ మేమైనా అత్యంత ప్రతిభతో ఆకర్షవంతంగా ఆడిన గవాస్కర్‌కు భారతజాతినంతటినీ కృతజ్ఞతలు తెలుపుకోవలి.

— జి. వి. శేషు, 62 - బి, అశోక్ నగర్, విజయవాడ - 2.

పరిపాలన సామర్థ్యం

అయ్యా, భారత దేశములో రాష్ట్రపతి పదవి చేపట్టిన వ్యక్తులలో ఇప్పటి రాష్ట్రపతి డా. నీలం సంజీవరెడ్డిగారికి ప్రత్యేకత్వం ఉన్నది. ప్రస్తుత దేశంలో వెంకట్ నియోగపు అనిశ్చిత రాజకీయ వాతావరణములో రాష్ట్రపతి పాత్ర ప్రముఖ పాత్ర వహించవలసియున్నది. నీలకంఠ రాజకీయ నిర్ణయాలు రాష్ట్రపతి చెయ్యవలసియున్నది. ఇప్పటి పరిస్థితులు దృష్ట్యా నీలం సంజీవరెడ్డిగారు వ్యవహరిస్తున్న తీరు అభినందనీయం. ఆయన పదవులనలంకరించిన శ్రీ నీలం సంజీవరెడ్డిగారు రాష్ట్రపతిగా ఉండటం భారత ప్రజల అదృష్టం. పదిమంది పెద్దలు యొక్క ప్రశ్నలను పొందిన సంజీవరెడ్డిగారు మనుష్యుడు కూడా ప్రజా సేవే కర్తవ్యంగా భావించి, భారత ప్రజల కీర్తి ప్రతిష్ఠలను పెంపొందించడంలో పాలుపంచుకోవడం జరిగింది. ఆయన పరిస్థితులలో తీరు తెన్నులు పరిశీలించడం జాతికి గర్వకారణం. నిర్వహణలో ఈ సర్వస్వరుడు ఎలా దొరుకుతాడు గాక.

కె. కూర్మనాథస్వామి, శ్రీకాకుళం [శ్రీకాకుళం].

వార్తా కదంబం

ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతుల ప్రదానం

విశాఖపట్టణంలో ప్రముఖ జూనియర్ కళాశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు శ్రీ వి. ఆర్. ఎక్కన్ బహుమతి ప్రదానం చేసారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి. నిత్యానందయణ సభకు అధ్యక్షత వహించారు.

ఇంటర్ పబ్లిక్ పరీక్షలో అత్యధిక మార్కులు పొందిన కుమారి పద్మా జగన్మోహినికి, శ్రీ నామాల వెంకటనర్సయ్య స్మారక బంగారు పతకాన్ని బహూకరించారు. ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో గ్రూపులవారీగా అత్యధిక మార్కులు పొందిన, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు బహుమతులు వెంకట సుబ్బరాజు, కుమారి షైజగదీశ్వరి, శ్రీ సి. యస్. యస్. మూర్తి, శ్రీ కోట శ్రీనివాసరావు, కె. రాజేంద్రప్రసాద్‌లకు, యస్. యస్. సి. పరీక్షలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులు కె. యం. యస్. యస్ యస్ నరసింహప్రసాద్, కుమారి గ. వి. లక్ష్మి పూర్ణ, పి. జయరావులకు కూడా రజత పతకాలు ప్రదానం చేశారు. (స్వ. వి.)

ధర్మవరం

ధర్మవరంలోని మహిళా పాఠశాలలో గురుపూజోత్సవ కార్యక్రమం జరిగింది. శ్రీ జల్లి కృష్ణమూర్తి ప్రార్థన చేశారు. మునిసిపల్ కమీషనరు శ్రీ జె. జూషన్న, ప్రధాన మహిళా ఉత్తమ ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులుగా శ్రీ బి. శ్రీనివాసులు, శ్రీమతి కె. జానకమ్మ, శ్రీమతి కె. చంద్రలీలమ్మలను, స్థానిక మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ యస్. యశోదమ్మ సన్మానించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన స్థానిక జూనియర్ కళాశాల అధ్యాపకులు శ్రీ జె. బసవరాజు, శ్రీమతి యస్. యశోదమ్మ, శ్రీ సి. పుల్లారెడ్డి ఉత్తమ ప్రధాన్యతను గూర్చి ఉపన్యసించారు. సెంటర్ కార్యదర్శి శ్రీ బి. వేణున్న వందన సమర్పణతో నాటి సభ ముగిసింది.

వారల ప్రచురణ తీరుపట్ల ఫెర్నాండెజ్ విమర్శ

బొంబాయి, సెప్టెంబరు 11

ఉత్తర బీహారులో ఇటీవల తమపర్యటనను గురించి పత్రికలలో ప్రచురితమయిన వార్తలు యదార్థాలను ఎత్తిచేపినా వున్నాయని, దీనిని గురించి భారతీయ పర్యాటక సమాచార సమాచార్థ దళాన్ని ఆరిపించాలని సమతా నాయకులు శ్రీ ఫెర్నాండెజ్ కోరారు. విలేకరులతో మాట్లాడుతూ వైశాలి, ముజఫర్ పూరు, సీతామఢ్రి జిల్లాలలో తాము పర్యటించామని ఆవార్తలు పూర్తిగా వాస్తవాలకు విరుద్ధమని, కనుక సమాచార శాఖ విషయం గమనించి జర్నలిస్టుల వృత్తి, ప్రమాణాన్ని, విజ్ఞతనీ పరిరక్షించాలని సూచించారు. ధనికవర్గం జర్నలిస్టులను సాధనంగా వాడుకుంటూ ప్రధాని శ్రీచరణ్ సింగ్ నాయకత్వాన గల ఐక్యసంఘటన నాయకుల కార్యకలాపాలను వక్రంగా చిత్రించడానికి ప్రయత్నిస్తున్నదనిఆరోపించారు.

మధ్యంతర ఎన్నికలలో తమను ముజఫర్ పూరు నుంచి పోటీ చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారని తెలిపారు. ముజఫర్ పూరువద్ద జరిగిన బహిరంగ సభలో 300 మంది. ఎస్. ఎస్, కాంగ్రెసు (ఇం) సభ్యులు మూడు ముఠాలుగా చీలి వేర్పేరు చోట్ల నిలబడి నినాదాలిస్తూ తమ ప్రాంగణానికి ఆటంకం కలిగించారని, రాళ్ళు విసిరారని వెల్లడించారు. పోలీసులు వారిని కాపాడారని, పైగా అల్లరి జరుగుతుంటే చూస్తూ వూరుకున్నారని అన్నారు. అయితే ప్రేక్షకులు చొరవ చేసుకుని వారిని తరిమివేశారని, ఆ సభకు గంటన్నరకాపు ప్రసంగించానని చెప్పారు. సభను ఆపుజేసి తాము మాట్లాడకుండా పోయామని వెలువడిన వార్తలు తమకు ఆశ్చర్యం కలిగించాయన్నారు.

జనసినిమాలు



పడగొట్టే కుర్చీలకు డబ్బెవరిస్తారు

(రు. 10 బహుమతి పొందిన రచన)

మనము హోటల్లో గ్లాసు పగుల కొడితే యజమాని గ్లాసు డబ్బులు లాక్కొని వంపుతాడు. కాని సినిమాల్లో విలన్ హీరో పోట్లాడినప్పుడు కుర్చీలు విరిగిపోతాయి. ఎన్నో గ్లాసులు పగిలి పోతాయి. కాని ఎవరిని డబ్బులు చెల్లించ మని యజమాని నిర్బంధించడే!

పి. రామనవోహన్, పత్తికొండ.

భారత దేశంలో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు: వరుసగా 1. కెప్టెన్ జాన్‌హ్యూజెస్, 2. రోడ్నీమార్ష్ [వికెట్ కీపర్], 3. బోర్డర్, 4. డర్లింగ్, 5. ఆండ్రూమార్క్ హెల్డ్, 6. కిమరిడ్జ్ మన్ 7. కెర్నర్, 8. కెప్టెన్ జాన్ రైట్, 9. బ్రూస్ యార్డ్, 10. గ్రాహమ్ యాలోప్, 11. అలన్ బోర్డర్, 12. వాట్‌మోర్, 13. జమ్ పెగ్స్ 14. క్రిమ్‌పుడ్, 15. పీటర్ స్లేన్.



"అ బ్బాయి అందంగా వున్నాడు. సినిమాల్లో జేర్పించు రాజకీయాల్లో జేర్పించి పాడు చేయకు!"

దినఫలం

12-9-79 బుధవ

ప్రఫుల్లర్ ఘుమార్జ

మీకు, మీకుటుంబానికు నచ్చులకు కాబలసిన వాపులు, ప్రూవ, బాలా, కరానూనూనూను, ఆర్థి ఫిష్ అని, పిడ్డకంపనిలచెప్పులు బూట్లు, సాక్స్, మా బ్రాంచీలలో దొరుకును. మా బ్రాంచీలను దర్శించండి! మాకు సర్వము చేయటం, మేము అనుభవం పొందటం, క్వాలిటీగలవి సరసమైన ధరలకు అందించటం మా లక్ష్యం.

వేలం ప్రకటన

శ్రీ పూక్‌రాజర్మాచందర్ జైన్ అండు కో. సన్ బ్రోకర్, లై. నెం. 16618/67 సి.టి.ఆర్. నెం. 4/66 పోస్టులఫీసు రోడ్డు లేణిగుంట వారివద్ద కుదవయుంచి వాయిదా పోయిన వగలు ఇరిమిలు సదరు ఆభరణములో అమిరము 15.9.79 తేది వగలు 10 గంటలకు ప్రచురిమముచే అనుమతి పొందిన వా ద్వారా బహిరంగముగా వేలం జేయబడునని తెలియచేయ చడమైనది.

గమనిక: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపుపట్టాదారుడైనందున, రూల్సు అనుసరించి మీలోవ్యక్తిగత వర్తించి తగు నిబంధనములలో వేలం జేయబోవుగా మాకు తెలియజరచవలెను.

కె. ఎం. రామచంద్రయ్య సెట్టి
ప్రభుత్వ ఆమోదిత పాలిత వేలందారు
నెం. 17, బజారువీధి, తిరుపతి

బహిరంగ వేలము

తాకట్టుకిచ్చిన గడియారాలు విడిపించనివడ్డాలు.

శేఠ్ వో బిజీ హోల్‌సేల్, సెన్ బ్రోకరు 13/58 [పాత పుస్తకం] పంజాపేటవీధి నెల్లూరువారు తాకట్టు పెట్టబడినవి గడియారాలు విడిపించ పట్టిలు నోటు కేటలాగులో విడుదలయి ప్రకారం 20—9—79 ఉదయం గం.10లు 13/58 పంజాపేటవీధి, నెల్లూరులో బహిరంగముగా వేలము జరుపబడును. కె. వి. రామకృష్ణారావు, ప్రభుత్వము అనుమతించిన వేలందారు, 11/268, సంతపేట, నెల్లూరు.

పరులు పెట్టని సొమ్ము
పెన్నెలులు
వజ్రగానిగలాడే
నిడుపాటి నీలాలు
ఒత్తుగా
పెరుగుతాయి
WD
కొబ్బరి నూనె
వాడండి
1, 1½, 4 కె.జి.
డబ్బాలలో దొరుకుతుంది
½ కె.జి. ప్లాస్టిక్ డబ్బాలోకూడా
తయారుచేయువారు:
వివిధనుష్టోడి నాడార్ అండ్ సన్స్
టుటికొరిన్-628 001
EP-WD-37

అరెస్టు అయినవారి విడుదల; కర్నూలు విద్యార్థుల విజ్ఞప్తి

కర్నూలు, సెప్టెంబరు 11 : కర్నూలు పట్టణంలో అరెస్టు చేసిన వారి నందరిని వెంటనే విడుదల చేయాలని, హోటళ్ళలో తిను బండారాల ధరలను తగ్గించాలని బ్లాక్ మార్కెట్ సినిమా టిక్కెట్లు అమ్మకం జరుగకుండా చూడాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య కర్నూలుశాఖ, జిల్లా అధికారులను కోరింది. హోటళ్ళలో తినుబండారాల ధరలు పెంచినందుకు, సినిమా టిక్కెట్లు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నందుకు సమాఖ్య విచారం వ్యక్తం చేసింది. జైలులో నిర్బంధించిన యువకులకు ఆహారంగాని లేదా మంచి నీరుగాని సవ్వలు చేయడం లేదని ఆరోపించింది.

విద్యార్థులు కాని వారిని కూడా పోలీసులు నిర్బంధంలో తీసుకున్నారని, సైకిళ్ళమీద వస్తున్న వైద్య కళాశాల విద్యార్థి ప్రభాకరరావును పోలీసులు కొట్టారని, ఆయనకు ఎముక గాయం తగిలిందని సమాఖ్య ఆరోపించింది.

కర్నూలులో ప్రశాంత స్థితి

కర్నూలు పట్టణంలో ప్రశాంత పరిస్థితి నెలకొంది. పట్టణంలోని అన్ని దుకాణాలు, హోటళ్ళు తెరువబడినాయి. శాంతి భద్రతలను సరిరాకి చేయడంకుగాను పోలీసులు ఇప్పటికీ గస్తీ తిరుగుతున్నారు.

ఇప్పటివరకు ఏ విధమైన అవాంఛనీయ సంఘటన జరుగలేదని, పట్టణంలో ముఖ్య మైనచోట్ల సాయుధ రిజర్వు పోలీసులు గస్తీ తిరుగుతున్నారని డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సి. వి. నరసయ్య తెలిపారు. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ప్రజలు పోలీసులతో సహకరించాలని ఆయన కోరారు.

రాజ్‌ఘాట్‌ను శుద్ధి చేసే ఆత్మాహుతి

లక్నో, సెప్టెంబర్ 11 : అక్టోబర్ 2న రాజఘాట్‌లోని సమాధాని గంగా జలంలో అభిషేకించాలని శ్రీ రాజనారాయణ్ చేస్తున్న ప్రయత్నాలను విరమింప జేయాలని ఉత్తరప్రదేశ్ విద్యార్థి యువజన సంఘాలు నెడిక్కడ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డికి విజ్ఞప్తి చేశాయి.

శ్రీ రాజనారాయణ్ చేయ తలపెడుతున్న కార్యక్రమాల మీద నిషేధం విధించనిపక్షంలో ఈ యువజన సంఘాల నాయకులు సజీవ దహనం చేసుకుంటారని హెచ్చరించినట్లు తెలిసింది.

శ్రీ రాజనారాయణ్‌వంటి దురాశాపరులు, నైతికంగా పతనం చెందినవారు జాతిపిత మహాత్మా గాంధి నమాధిని తాకడంవల్ల దేశ ప్రతిష్ఠ దెబ్బతినే ప్రమాద మున్నదని ప్రజలంతా ఒక విజ్ఞప్తిలో పేర్కొన్నాయి.

(హిందూస్థాన్ సమాచార్)

విశాఖజిల్లా సర్పంచ్‌లు 17 మంది కాంగ్రెస్(ఐ)లో చేరిక

20వ తేదీ ప్రజాప్రదర్శనకు ఎంపి; ఎంఎల్ఎలతో కమిటీ

గుంటూరు, సెప్టెంబరు 10 : కరువు నివారణకు తక్షణమే తగు సహాయ చర్యలు తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచూ రాష్ట్ర వ్యాపితంగా తాలూకా, జిల్లా రెవెన్యూ ఆఫీసులవద్ద సెప్టెంబరు 20వ తేదీన పెద్ద ఎత్తున ప్రజా ప్రదర్శనలు జరుపవలసిందిగా రాష్ట్ర లభిల పక్ష కమిటీ ఇచ్చిన పిలుపును జయప్రదం చేసేందుకు గుంటూరు జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు గుంటూరు పట్టణంలో జనరల్ సర్పంట్స్ అసోసియేషన్ హాలులో సమావేశమై అన్ని తాలూకాల్లోను సంయుక్త సమావేశాలు జరిపి తాలూకా, పట్టణ, గ్రామ స్థాయిలోగూడా పిలుపునిచ్చిన కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలలో పెద్ద ఎత్తున ప్రచారం గావించి సెప్టెంబరు 20వ తేదీన అన్ని తాలూకాలలోను రెవెన్యూ కార్యాలయాలవద్ద ప్రజా ప్రదర్శనలు జయప్రదం చేయుటకు గట్టిగా పూనుకోవాలని తీర్మానించారు. ఉద్యమ నిర్వహణకు ఈ క్రింది వారితో కమిటి ఏర్పడింది:

సర్వశ్రీ కొరటాల సత్యనారాయణ ఎం.ఎల్.ఎ., పులుబంకా వెంకటపతి, కొండ్రపల్లి నరసింహారావు, కె. వి. రాజుకృష్ణారావు, ప్రభుత్వము అనుమతించిన వేలందారు, తదితరులు.

'వంశీ' అధ్యర్యాన పాటల పోటీలు

హైదరాబాదు, సెప్టెంబరు 11: వంశీ బుక్కరీ వారి సహకారంతో అవుత్సాహిక కథకారులలో 'ఉత్తములను నిర్ణయించి, బుక్కరీ వారి అవార్డ్స్‌ను అందిస్తున్నది. నాటిక, కవిత, కథానిక, పాటలు, ఆటల పోటీలను నిర్వహిస్తున్నది. పాటల పోటీని రాష్ట్రమంతా నిర్వహిస్తుంది. ఎంట్రీలకు ఆఖరి తేదీ సెప్టెంబరు 15.

నేషనల్ సేవింగ్స్ పబ్లిసిటి ఉపకమిటి పునర్వ్యవస్థీకరణ

హైదరాబాదు, సెప్టెంబరు 11: ఆంధ్రప్రదేశ్ నేషనల్ సేవింగ్స్ కమిషనర్ పేర్కొన్న పరిస్థితులు రాష్ట్ర నేషనల్ సేవింగ్స్ రాష్ట్ర సలహాబోర్డు పబ్లిసిటీ ఉపకమిటీ దిగువ పేర్కొన్న సభ్యులతో ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది.

చైర్మన్ : ఆంధ్రప్రదేశ్ నేషనల్ సేవింగ్స్ కమిషనర్.

సభ్యులు — రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల డైరెక్టర్, నేషనల్ సేవింగ్స్ హైదరాబాదు ప్రాంతీయ డైరెక్టర్, నేషనల్ సేవింగ్స్ విజయవాడ ప్రాంతీయ డైరెక్టర్, ఆకాశవాణి కేంద్రం స్టేషన్ డైరెక్టర్, కార్యదర్శి నేషనల్ సేవింగ్స్ అడిషనల్ స్టేట్ కమిషనర్, సభ్యులు— దక్కన్ క్రానికల్ సంపాదకుడు, ఆంధ్రప్రభ సంపాదకుడు, మిలాప్, సినియాసిల్ సంపాదకులు.

రైతులకు ట్రాక్టర్ తగిన శిక్షణ

మిర్యాలగూడ, సెప్టెంబరు 11: హిందుస్థాన్ మిషన్ టూల్స్ కంపెనీ ఆధ్వర్యంలో హైదరాబాదు సెంటర్ (సైజెస్) కంపెనీవారు రైతులకు రుచితంగా జెటార్ ట్రాక్టర్లు యంత్రాలను ఆనికీచేసే కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనివలన రైతులు ట్రాక్టర్లు ఎలాన పాలో, విధంగా ఆధునిక పరికరాలతో తదితర వ్యవసాయాలను హెచ్.ఎం.టి. కంపెనీ ఇంజనీర్లు శ్రీ జి. వెంకటరావు, శ్రీ సార్లో వివరించారు.

సాగర్ ఆయకట్టు ప్రాంతంలో జెటార్ ట్రాక్టర్లు ఉచిత సర్వీసులను రైతులు సద్వినియోగపరచుకోవాలని మార్కెటింగ్ ఆఫీసరు శ్రీ కె. సి. దాసు రైతులను కోరారు.

(స్వ. వి.)

సెల్యూలోజ్ కాగితం ప్రాజక్టు

మిర్యాలగూడ, సెప్టెంబరు 11 : తుంగపాడు గ్రామంలో తెలంగాణా సెల్యూలోజ్ కాగితపు ప్రాజెక్టుకు నల్లగొండ జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. కె. ఆలోరా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ అలోరా జిల్లాలోని నిరుద్యోగులకు ప్రథమంగా ప్రాజక్టులోని ఉద్యోగాలు భర్తీ చేయాలని ఆయన ప్రాజెక్టు యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి పరిశ్రమల నెలకొల్పేందుకు యువకులు ముందుకు రావాలని, వారికి ప్రభుత్వం తగు ప్రోత్సాహం ఇస్తుందని ఆయన అన్నారు. ప్రాజెక్టు ప్రమోటర్ శ్రీ ఎస్. అనిల్‌నాయుడు సభికులకు స్వాగతం పలుకుతూ నల్లగొండ జిల్లాను వెనుకబడిన జిల్లాగా ప్రకటించుటకు నల్లగొండ కేంద్ర ప్రభుత్వముచే ప్రాజక్టు అంచనాలో 15 శాతము మంజూరు అయ్యేలా కాటన్ టెక్స్‌టైల్స్ పరిశ్రమ జిల్లాలైన ప్రకాశం, గుంటూరులలో అభివృద్ధియ్యే అవకాశాలున్నట్టు స్థానికంగా వనిగడ్డి అందుబాటులో వున్నట్టు ఆయన తెలిపారు.

ప్రాజక్టు చీఫ్ ప్రమోటర్ శ్రీ డి. నర్సింహా ప్రసంగిస్తూ ప్రాజెక్టు 1500 టన్నుల సెల్యూలోజ్ కాగితం ఉత్పత్తి చేయగలదన్నారు. అల్పా సెల్యూలోజ్ కాగితము, డెమ్మీ పిల్నర్ కాగితము, ఇన్సులేషన్ కాగితము, పిల్టర్ రాడ్స్, సిగరెట్ పిల్టర్ కాగితపు,నర్సికల్ కాటన్ ఉత్పత్తి చేయగలదని ఆయన చెప్పారు. ముఖ్యఅతిథిగా శ్రీ జి. గోపాలరెడ్డి వచ్చారు. స్థానిక తహశీల్దారు శ్రీ రంగారావు, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ శ్రీ ఎస్. కోటిరెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.(స్వ.వి)

అటవీశాఖమంత్రి శ్రీ అగిళం వీరప్ప ఇటీవల కదిరి తాలూకా కొండాపురం గ్రామములో రు. 30 వేల విలువచేసే పూర్తి ప్రజల విరాళముతో నిర్మింపబడ్డ గ్రామీణ పశువైద్యశాల భవనానికి ప్రారంభోత్సవము జరుపుతున్నప్పటి చిత్రం. రాయలసీమ అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ మొగల్ పైచులాల్లేగ్, ధర్మవరం శాసనసభ్యుడు శ్రీ జి. ఆనంతరెడ్డి కూడ చిత్రంలో వున్నారు.

అల్లూరు జూనియర్ కళాశాల లెక్చరర్‌కు కత్తిపోట్లు: నిషేధాజ్ఞలు విధింపు

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, సెప్టెంబరు 11 : ఈనెల 4వ తేదీన అల్లూరు జూనియరు కళాశాల కరస్పాండెంటు వద్దుతు దారులు అదే కళాశాలలోని కామర్స్ లెక్చరర్ కొల్లు కుదురు పుల్లయ్య ఇంటిపై దాడి చేసి ఆయనను కత్తితో పొడిచారు. ఇదేవర్గం కళాశాల ప్రిన్సిపాల్‌పై దౌర్జన్యం జరిపి ఆయనను కొట్టారు.

పుల్లయ్యను నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రిలోవున్న ఆయన కోలుకుంటున్నారు. ఆయనకు 7 కత్తిపోటు గాయాలయ్యాయి. కోవూరు తాలూకా మజిస్ట్రేటు నిషేధాజ్ఞలను, 144వ సెక్షన్ విధించారు. ఈ సందర్భంగా కుదురిని కస్టడీలోకి తీసుకున్నారు.

ఆసుపత్రిలో వున్న పుల్లయ్య ఆంధ్రపత్రిక ప్రతినిధికి ఈవిధంగా తెలియజేశారు. "197 డిశంబరులో మాధవీ టాకీస్ లెక్చరర్‌గా నియమింపబడిన ఎం. వేణుగోపాల్ రావు నుంచి రు. 4 వేలు, అదే విధంగా మరో నలుగురు వ్యక్తుల నుంచి డబ్బు తీసుకొని దుర్వినియోగ పరచినట్లు తెలియజేసినందుకు తనపైనా, కళాశాల ప్రిన్సిపాలుపైనా కరస్పాండెంటు ద్వేషం పెంచుకున్నాడు. 79 జూన్ నుంచి వెనుగోపాలరావుకు, కరస్పాండెంటు వేతనం చెల్లించలేదు. కళాశాల విద్యార్థి ఎన్నికల ప్రచారంలో పాల్గొనటం ద్వారా విద్యార్థి యూనియన్ ను రెండు వర్గాలుగా చీల్చారు. మొత్తం వ్యవహారాన్ని ఆయన గ్రామ రాజకీయాలుగా మార్చారు. చిట్టచివరకు వేణుగోపాలరావు మరణ నిరాహారదీక్ష ప్రారంభించారు. తనను కత్తితో పొడవడ ముందు కరస్పాండెంటు వర్గం కళాశాల ప్రిన్సిపాల్‌పై దౌర్జన్యం జరిపి కొట్టారు. తరువాత వారు తమ ఇంటికి వచ్చి, తన స్నేహితుల గొంతుననుకరించి తనను పిలిచారు. తలుపు తెరువగానే మూక తనను క్రింద పడవేసి కత్తులతో పొడిచారు. కొంతసేపు అయిన తర్వాత వెనుకద్వారం ద్వారా బయటకు వచ్చి స్నేహితులను కేక వేశాడు. అదే సమయంలో అటు వచ్చిన గ్రామ సర్పంచ్ టాక్సీలో పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్ళాడు. ఆతర్వాత స్థానిక ఆసుపత్రిలో చేర్చాడు. అనంతరం తనను నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీ చేశారు.".

జనతా పార్టీతో పొత్తు వద్దు: రిపబ్లికన్ పార్టీ నిర్ణయం

నాగపూర్, సెప్టెంబరు 11: వచ్చే ఎన్నికలలో జనతా పార్టీతో ఏవిధమైన సంబంధం పెట్టుకోరాదని భారత రిపబ్లికన్ పార్టీ (గవాయ్ వర్గం) నిర్ణయించింది.

పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం రెండు రోజులపాటు ఇక్కడ జరిగి నిన్న ముగిసింది. ఈ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

కాంగ్రెస్ (ఐ) జనతా (ఎస్) కాంగ్రెస్ (ఎస్) పాలకపక్షాలతో సహా లౌకికవాదంలో నమ్మకంగల ఏ పార్టీతోనైనా సర్దుబాట్లకు సయత్నించవలసిందిగా రాష్ట్ర శాఖలను ఆదేశించినట్లు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎస్. గవాయ్ విలేఖరులకు చెప్పారు.

జాతీయ కార్యవర్గ సభ్యులు 26 మంది లో 19 మంది ఈ సమావేశానికి హాజరైనట్లు ఆయన చెప్పారు.

జనతా పాలనలో హరిజనులపై అత్యాచారాలు పెరిగినందుకు కార్యవర్గం ఆందోళన వ్యక్తం చేసిందని శ్రీ గవాయ్ తెలిపారు. శ్రీ జగ్జీవన్‌రాం పేరిట షెడ్యూల్డ్‌కులాల వోటును లాగడానికి జనతాపార్టీ చేస్తున్న ప్రచారాన్ని కూడా కార్యవర్గం నిరసించిందని శ్రీ గవాయ్ తెలిపారు.

నవబౌద్ధులకు రాయితీలను పునరుద్ధరించడాన్ని వ్యతిరేకించి శ్రీ రాం తాను మత తత్వ వాదినని నిరూపించుకున్నారని, అందుకే మత దురభిమానికారుల సాహచర్యంలో ఆయన పోయిగా వున్నారని ఈ సమావేశం అభిప్రాయ పడినట్లు శ్రీ గవాయ్ తెలిపారు.

గుంటకల్లులో కళాశాల విద్యార్థుల ఊరేగింపు

గుంటకల్లు, సెప్టెంబరు 11: అనంతపురం కళాశాల విద్యార్థులపై పోలీసులు జరిపిన అమానుష చర్యలను వ్యతిరేకిస్తూ గుంతకల్లులో శ్రీ కన్యకాపరమేశ్వరి కళాశాల, ఇంటర్ విద్యార్థులు 7వ తేదీన తరగతులను బహిష్కరించారు. పట్టణంలోని అన్ని పాఠశాలలను మూయించి ప్రజ్ఞోండమైన వూరేగింపు తీశారు.

ప్రభుత్వం సరళీకరించిన పుస్తకాలను మార్కెట్టులో అధిక ధరలకు అమ్ముతున్నందుకు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

(స్వ.వి.)

కళాశాల విద్యార్థికి కత్తిపోట్లు

విజయవాడ, సెప్టెంబరు 11: స్థానిక సాతవాహన కళాశాలలో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ వర్గానికి చెందిన ఒక విద్యార్థిపై కొందరు దుండగులు నేడు ఉదయం దాడి చేసి కత్తితో పొడిచినట్లు నేడిక్కడ సమాచారం అందింది.

ప్రమాదకర పరిస్థితిలో అతనిని ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి ఆందోళనకరంగా వుంది.

కళాశాల దగ్గర గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిసింది. (హి.స.)

గెలువడానికి లక్షలు ఎదురుచూస్తున్నాయి

త్వరపడండి! మా మహాదేవి గ్రూపులో చేరండి.

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే 2,50,000 మంది సభ్యులుగాలేరు అను పిల్లు పొదుపు మొత్తాలను గుజరాత్ సేవింగ్స్ పథకాలలో దాచుకొంటు ఉన్నారు. మీరు మా మహాదేవి గ్రూపులో చేరండి. మొదటివెల రు. 24 అనుకుని 22 వెలకు సం 14 రు. 20 వంతున చెల్లించి ప్రతివెల క్రింద లక్షలు గెలవండి.

మొదటి వెలకు రు.24లు మీరు వంచి అందిన వెంటనే మీకు ఉపయోగపడేవి.
(ఎ) లక్కీ నెంబర్ గల పాస్ పుస్తకం. (బి) 16" అందిన మీ ఫోటో
(సి) మా సెంటరు కంటా తెల్లించడానికి వీలుగా అకౌంటు నెంబరు.

మీరు ఏ ప్రదేశమువారైనా 60 వెలల పథకము పూర్తయ్యేలోగా గెలవకపోయినట్లయితే మీ పొదుపుడబ్బుతోపాటు స్పెషల్ బోనస్ రు 280లు చొప్పున మీకు చెల్లించబడుతుంది.

ఇంకనూ ఎక్కువవివరాలకుఉచితరకాన్ని పంపించబడును. (తెలుగు లేదా ఇంగ్లీషులో) మాకు వ్రాయండి. లేదా మీ పేరుంటుకు పక్కనివారిని మా బ్రాంచీలను సంప్రదించండి.

గుజరాత్ సేవింగ్స్
5-1-753 బ్యాంకు వీధి
కోఠి, హైదరాబాద్. పిన్: 500406.

★చంద్రలోక్ బిల్డింగ్స్, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్ - 500003.
★గాంధీనగర్, కోటవారి బిల్డింగ్, లిస్టెంట్ రోడ్, విజయవాడ - పిన్:72152
★డా. సుందర్స్ క్లినిక్, గాంధీబాక్, విజాపాబాద్.
★46-22-5 స్టేషన్‌రోడ్, విశాఖపట్నం - 530016
★డోర్‌నెం. 23-11-40 నరేంద్ర బిల్డింగ్, ఏలూరుబజార్, గుంటూరు
★5-4-51 ఇందిరా రోడ్, పల్లోండ - 500001.
★15, జి.వి. మున్సిపల్ బిల్డింగ్, బ్రాడీపేట్ రోడ్, నెల్లూరు.
★1-5-5 శాస్త్రి రోడ్, కరీంనగర్.
★వ్యాపారస్థులరావు బిల్డింగ్, సుభాష్ రోడ్, జమ్మూరెడ్డి.
★అశోక్‌టాకీస్ వద్ద నిర్మల్.
★1-6-57 మార్కెట్ రోడ్, బ్యాంక్ పక్కవద్ద జగిత్యాల, కరీంనగర్ జిల్లా.

ఆంధ్రప్రదేశ్‌లో 31 బ్రాంచీలు, ఇండియా అంతటా బ్రాంచీలు గలవు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

తేది 1-9-1979 నుండి ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా సవరించబడుచున్నది

మీరు ఓటరేనా?

లోక్‌సభకు జరుగనున్న మధ్యంతర ఎన్నికల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్‌లో అర్హులైన వ్యక్తులందరిని వోటర్ల జాబితాలో చేర్చేందుకుగాను ఎన్యుమరేటర్లు తి. 1—9—1979 నుండి ఇంటింటిని దర్శించి సవరించబడిన వోటర్ల జాబితాను తయారుచేయు సంకల్పించబడింది. 1979 జనవరి 1 వ తేదీనాటికి మీరు 21 సం. లు లేదా అపైబడి వయస్సుగలవారై వుండి, అర్హులై వుంటే మీ వోటర్లజాబితాలో చేరే హక్కు వుంది. ఎన్యుమరేటర్లు మీ ఇంటిని త్వరలో సందర్శించనున్నారు. దయచేసి వీరితో సహకరించి జాబితాలో చేర్చేందుకు మీ ఇంటిలోగల అర్హులైన వారందరి సరియైన వివరాలు ఇవ్వగోరుతున్నాము. ఎన్యుమరేషన్ ఫారంపై సంతకంచేసి, దాని నకలును జేబులోని భద్రంగా మీలో వుంచండి. ఈ మార్పులను చేయబడిన జాబితాలో పేర్లుగలవారు మాత్రమే, త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికలలో వోటు వేయు అర్హత గల్గియుందురు.

ఒక వేళ ఎన్యుమరేటరు తి. 15—9—1979 నాటికి మీ ఇంటిని సందర్శించకుండా వున్నట్లయితే లేదా ఎన్యుమరేషన్ ఫారం నకలును ఇవ్వకున్నట్లయితే, మీరు తగు క్రింది అధికారులను వెంటనే సంప్రదించవలెను.

దగ్గర్లోగల రెవెన్యూడివిజనల్ ఆఫీసర్ లేదా తాసిల్దారు — గ్రామాల విషయంలో

హైదరాబాదు - సికిందరాబాదు జంటనగరాలు

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు, హైదరాబాదు సర్కిల్ ఆఫీసుల యొక్క ఆయా డిప్యూటి కమిషనర్లు. — హైదరాబాదు ప్రాంతం.

డిప్యూటి కమిషనర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు, సికిందరాబాదు డివిజన్, సికిందరాబాదు. — సికిందరాబాదు ప్రాంతం.

హైదరాబాదు,
తి. 24.8.79.

బిల్ సుఖ్‌రామ్
చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ మరియు సెక్రటరీ టు గవర్నమెంటు.

అన్నపూర్ణ ఇంటిలో అన్నానికి కరువు

వారణాశి, సెప్టెంబరు 11 : అనావృష్టి కారణంగా వారణాశి, చుట్టుప్రక్కల గ్రామాలలో దుర్భిక్షం, మంచినీటి కొరత, విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడి ప్రజలు తిండి గింజలు దొరకక కడుపు చేత పుచ్చుకుని వలస పోవలసిన పరిస్థితి ఏర్పడింది.

తమతోబాటు పశువులను కూడా తీసుకువెళ్ళ లేక పోయినందువల్ల అవి నిర్మానుష్యమైన గ్రామాలలో మిగిలి పోయి చేస్తున్న దీనారావాలు వర్ణనాతీతం.

వారణాసిలోని నౌగడ్, మీర్జాపూర్, అదల్‌పోట్, అహిరౌరా ప్రాంతాలలో ప్రజలు ఆకులు, అలములు తింటున్నట్లు తెలిసింది.

కొంతమంది ఒక పూట మాత్రమే రొట్టెలు తిని మిగిలిన పూటలు పస్తులుంటున్నారు. ఇక్కడి వారితో కొంతమంది భారత సరిహద్దులు దాటి నేపాల్‌లో ప్రవేశించినట్లు కూడా వార్తలందుతున్నాయి.

ప్రభుత్వం అందజేసిన నీళ్లట్యాంకర్లలో కూడా ఒకటి రెండు రోజులకు సరిపోయిన నీళ్లు మాత్రమే ఉన్నాయి.

చంద్రప్రభ, కర్మనాశ, అదల్‌పోట్, జలాశయాలలో నీరు అడుగంటింది.

వారణాశి జిల్లాలోని ఒక గ్రామానికి గంగానది నాలుగువైపులా ఉంది. 1978లో గంగానదికి వరదలు వచ్చి ఈ గ్రామం తుడిచిపెట్టుకు పోయింది. కానీ ప్రస్తుతం ఈ గ్రామంలో నీటిమక్కు దొరకడంలేదు. గంగానది నీటిమట్టం కూడా రోజురోజుకూ తగ్గిపోతూండటంతో, ఈ గ్రామంలోని కాలువలు ఎండిపోవడం ప్రారంభించాయి.

—(హిందూస్థాన్ సమాచార్)

భారత తయారీ సంస్థ

రీజనల్ ఆఫీసు, ఏ.పి. హౌసింగ్‌బోర్డు బిల్డింగ్స్, సుందరంబాబా రోడ్, హైదరాబాద్-500001

టెండరు ఇ25(128)79 కాంట్రాక్టు-పాండ్లింగ్ మరియు రవాణా కంట్రాక్టర్లు

మనతోగోర్, హైదరాబాద్ -18 వద్ద గల ఫుడ్ కార్పొరేషన్ గిడ్డంగుల వద్ద తేది 1-11-79 నుండి లేదా ఆ తర్వాత నిర్ణయించు పనిరోజుక తేది నుండి రెండు సంవత్సరాల కాలమునకు పాండ్లింగ్ మరియు రవాణా కంట్రాక్టర్లుగా నియమించబడుటకు దీనికొరకు టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు ఫారములు (ఇతరులకు మార్కుక్ నరాదు)ను రు. 15-71 (తిరిగి ఇవ్వబడదు) పంజాగుట్ట మరియు మనిఆర్డర్లు ద్వారాచెల్లించి అన్ని పనిరోజులలోపు ఉ.11గం. నుంచి సా. 4 గం.ల లోపు తేది 27.9.79 వరకు సీనియర్ రీజనల్ మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ వారి నుంచి పై అడ్రసులో పొందవచ్చును.

భర్తీ చేసిన టెండర్లకు రు. 10,000 లకు ధరావతును "ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్" పేర్న ఏదేని షెడ్యూల్ బ్యాంకుపై తీసుకున్న డిమాండు డ్రాఫ్టును జతపరచి సీనియర్ రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ వారికి పై అడ్రసుకు 28-9-79 సా. 3-00 గంటలలోపు అందునట్లు పంపాలెను. సదరు టెండర్లు అదే రోజు సా. 3-30 గంటలకు తెరువబడును. ధరావతును వగదుగా/చెక్కుల ద్వారా అంగీకరించబడదు. ధరావతు జతపర్చని టెండర్లు, షరతులతో కూడిన టెండర్లు నిరాకరింపబడును. విజయము లభించిన టెండరుదారు రు. 50000లకు సెక్యూరిటి డిపాజిటును టెండరు అంగీకరించిన ఒక వారము రోజులలోపు జమ్మించవలెను. అంతేకాక ఈ మొత్తములో 50 శాతమును సదరు వ్యక్తిగా ఒక మొత్తంగా జమ్మించుటకును, మిగతా 50 శాతమును ఈ కాంట్రాక్టుకు సంబంధించిన ప్రతి అనుమతింపబడిన బిల్లులోనుండి 5%వంతున మినహాయించుటకు దీనికొరకు చెప్పబడినది.

..... సీనియర్ రీజనల్ మేనేజరు.

సమత మానవత
జీవితరాగం
ఈస్ట్‌మన్ కలర్
వారం
దర్శకత్వం
వి.మధుసూదనరావు
నిర్మాత
కె.చటర్జి
సంగీతం చక్రవర్తి
alpana
SREE PUBS


బి.నాగేంద్రరావు
సమర్పించు
నవశక్తి పిక్చర్స్
2 వ వారం....
టైగర్
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: నందమూరి రమేష్
నిర్మాత: పి.నారాయణరావు
SREE PUBS


సెప్టెంబర్ 15 విడుదల
శ్రీచరిత్ర చిత్ర
శక్తిపీఠాలు
కలర్
నిర్మాత: తమ్మారెడ్డి వి.కె
స్క్రీన్ ప్లే దర్శకత్వం: వేణు
సంగీతం: చక్రవర్తి, కెమెరా: ఆర్.రామారావు, మాటలు: సత్యానంద
L.A.A